


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
బుధవారం 17-12-2025 పేజీలు : 20




- విశాఖ జిల్లా అధ్యక్షులుగా చోడే పట్టాభిరామ్ నియామకం
- ఎట్టకేలకు వీడిన ఉత్కంఠ
- సీనియార్టీకి ప్రాధాన్యత
- కీలక సామాజిక వర్గానికి కీలక పదవి



# జిల్లా అధ్యక్ష పీఠంపై పట్టాభి


2వ పేజీలో


# వణికిస్తున్న చలిపంజా

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రోజురోజుకి పెరుగుతున్న చలి
- చలి దాటికి బెంబేలెత్తుతున్న ప్రజలు
- ఏజెన్సీ ప్రాంతాలలో దారుణ పరిస్థితి
- వికాసిస్తున్న అడివి అందాలు
- పొగ మంచుతో ఇబ్బందులు
- తలెత్తుతున్న అనారోగ్య సమస్యలు
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు



# సింహాచల క్షేత్రంలో మ్రోగిన నెలగంట...

వైభవంగా ధనుర్మాస, వైభవోపేతంగా,ఆధ్యాత్మిక సౌరభంతో ప్రారంభమైంది






3వ పేజీలో


## రోడ్డు ప్రమాదంలో

# అరిలోవ క్రైం పోలీసుల కు గాయాలు..!

- ఎస్సై కు స్వల్ప గాయాలు,కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు



(విశాఖ క్రైం :మేజర్ న్యూస్) విశాఖ దారపాలెం జరిగిన దోపిడీ దొంగల కేసులో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ నేపధ్యంలో అరిలోవ క్రైం పోలీసులు


(వార్త 3వ పేజీలో )

# వణికిస్తున్న చలి పంజా..

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖ జిల్లాలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. పాలు, కూరగాయల విక్రయదారులు, పారిశుధ్య కార్మికులు, రైతులు చలితో వణికిపోతున్నారు. డిసెంబరు 7 నుంచి 21 వరకు శీతల గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు!! జిల్లాలో మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కూలీలు, కార్మికులు పనిస్థలాల్లో చలిమంటలు వేసుకుంటున్నారు. ఉదయం వేళల్లో చలితీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇంట్లో నుంచి బయటకి రావడానికి ప్రజలు జంకుతున్నారు. సాయంత్రం ఎనిమిది దాటిందంటే రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో పొగమంచు కొంతమేర కనిపించినా, చలి తీవ్రత మాత్రం వణికిస్తోంది. డిసెంబర్లోనే చలి ఇంత తీవ్రంగా ఉంటే జనవరి, ఫిబ్రవరిలో చలితీవ్రత ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నగరంలోని ఉన్ని దుస్తులు, స్వెటర్ల దుకాణాల వద్ద కొనుగోలుదారులతో సందడి నెలకొంది. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అక్కడ చలి పంజా విసురుతుంది. చలి తీవ్రత పెరగడంతో ఏజెన్సీ ప్రజలు గజ గజా వణుకుతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పేరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. బయటకు వెళ్లంటే గజగజ వణుకుతూ వెళ్లాల్సిందే. ఉదయం లేద్దమంటే చలి విరుచుకుపడుతోంది. పొద్దెక్కే వరకు చలి అల్లాడిస్తోంది. రోజు రోజు ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలితో ఊ.. ఆ.. అంటూ గిరిజనులు అల్లాడుతున్నారు. సాయంత్రం నుంచే ఉమ్మడి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం 10 గంటల వరకు కూడా చలి తీవ్రత తగ్గడం లేదు. మద్యాహ్న వేళ తప్ప మిగతా సహయాల్లో ఎండ ప్రభావం అంతగా లేదు. దీంతో ఏజెన్సీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి కారణంగా మన్యం ప్రాంతంలో గిరిజనులు ఇళ్ల ముందు నేగడి(అగ్గి) చలి మంటల వద్ద వెచ్చదనం కోసం కూర్చుంటున్నారు. ఏజెన్సీలో తెల్లవారుజామున కురుస్తున్న పొగ మంచుతో బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. చలి ఈ నెలలో ఈ స్థాయిలో ఉందంటే జనవరి నెలలో ఇంకేంత చలి ఉంటుందోని ప్రజలు జంకుతున్నారు. చలి భయంతో ప్రజలను బెంబేలెత్తిస్తుంది. ఒకే సారి చలి తీవ్రత పెరగడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. నీటి ప్రాంతాలు ఉన్న చోట మరింత చలి ఎక్కువగా ఉంది. పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగటిపూట సైతం స్వేటర్లు, దుప్పట్లు కప్పుకుని పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రానున్న రోజుల్లో సైతం ఇదే పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

### సీజనల్ వ్యాధులు..

చలి తీవ్రత కారణంగా సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆస్తమా వ్యాధి గ్రస్థులు జాగ్రత్తగా ఉండాలని పలువురు వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రతతో పెద్దలు, చిన్నారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రిళు సమయంలో భయటకు వెళ్లే వారు, ఉద్యోగాల నుంచి ఇంటికి వచ్చే వారు, తెల్లవారుజామున ఇంటింటికి వెళ్లే పేపర్ బాయ్లు, వాకింక్ వెళ్లే ప్రజలు, పంచాయతీ కార్మికులు, రైతులు చలి భయంతో వణికిపోతున్నారు.

### జాగ్రత్తలు అవసరం..

చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి. ఆస్తమా సమస్యలు ఉన్న వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలి.

శ్వాస తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే హాస్పిటల్ కి రావాలి. చలి కారణంగా ఉదయం, రాత్రి వేళల్లో తిరగవద్దు. వయస్సు పైబడిన వారు చలిలో బయటకు వస్తే పెరాలసిస్ వచ్చే ప్రమాదం ఉంది. చిన్నపిల్లలు, పెద్దలు మరింత అప్రమత్తంగా ఉండాలి వైద్యులు తెలియజేస్తున్నారు.

# నైపుణ్యం కోసం ప్రపంచం చూపు ఉత్తరాంధ్ర వైపు

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

- ఉత్తరాంధ్రలో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కావడం చారిత్రాత్మక దినం
- ఏవియేషన్ లో కీలక సంస్కరణకు ఆనాడు మంత్రిగా ఉన్న అశోక్ గజపతి రాజు బీజం వేశారు
- 30 ఏళ్ల దూర దృష్టితో చంద్రబాబు ఆలోచన.. భవిష్యత్ అవసరాలు తీర్చనున్న జిఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ



**విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్:** నైపుణ్యం కోసం భవిష్యత్ లో ప్రపంచం.. ఉత్తరాంధ్ర వైపు చూస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం నాడు విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో జిఎంఆర్, మన్సాస్ సంస్థల మధ్య ఏవియేషన్ ఎడ్యుసిటీ నిర్మాణం కోసం ఏం.ఓ.యు మార్పిడి కార్యక్రమంలో గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో కలసి.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వేదికపై నుండి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కావడం దేశంలోనే చరిత్రాత్మక రోజు అని రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రిగా ఉండటంతో పాటు.. ఓ ఉత్తరాంధ్ర వాసిగా చాలా గర్వపడుతున్నా అని అన్నారు. గడిచిన పద్దెనిమిది నెలలు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల ప్రత్యేక దృష్టి ఉత్తరాంధ్ర పై నిలిపారని కితాబిచ్చారు. ఇన్నాళ్లు మనం చూసిన ఉత్తరాంధ్ర వేరు.. రేపటి ఉత్తరాంధ్ర వేరు అని స్పష్టం చేశారు. ప్రధానంగా ఏవియేషన్ రంగంలో ప్రపంచానికే కేంద్రంగా ఉత్తరాంధ్ర మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానిగా మోదీ మొదటి సారి బాధ్యతలు తీసుకున్నప్పుడు అందులో పౌర విమానయాన శాఖ మంత్రిగా ప్రస్తుత గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు ఉండేవారని.. అనేక కీలక సంస్కరణలకు ఆనాడే ఆయన బీజం వేశారని అన్నారు. ప్రస్తుతం 12% వృద్ధి రేటుతో దూసుకుపోతున్న ఏకైక రంగం దేశ విమానయాన వ్యవస్థ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం 800 విమానాలు అందుబాటులో ఉంటే.. సమీప భవిష్యత్లో మరో 1700 విమానాలకు ఇప్పటికే ఆర్డర్లు వెళ్లాయని తెలిపారు. మిగిలిన లక్ష్యాలను పూర్తి చేసుకుని 3000 లకు పైగా విమానాలను కలిగి ప్రపంచంలోనే మేటిగా మన దేశ విమానాయన వ్యవస్థ నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కో విమానం నుండి సరాసరి 100 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటే.. లక్షలాది మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగుల అవసరం ఉందని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు.

# జిల్లా అధ్యక్ష పీఠంపై పట్టాభి..!!

- అసంతృప్తి చెందుతున్న ఆశావహులు
- మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యేలు
- భవిష్యత్తు ప్రణాళిక దృష్ట్యా పట్టాభి రామ్ కు పగ్గాలు

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

గత కొన్ని రోజులుగా విశాఖ టిడిపి జిల్లా అధ్యక్షుడి పీఠంపై చర్చ సాగింది. ఫలానా వ్యక్తికి పగ్గాలు ఇచ్చే అవకాశం ఉందంటూ బాగా ప్రచారం జరిగింది.. ఈ విషయంలో టిడిపి క్యాడర్ రెండు వర్గాలుగా చీలిపోయాయి. ఇందులో ఎంపీ వర్గం అంటూ అలాగే ఎమ్మెల్యేల వర్గం అంటూ బాగా ప్రచారం జరిగింది. అయితే ఇప్పటికే ఇద్దరు పేర్లను విశాఖ ఎంపీ భరత్ సూచించినట్లు తెలుస్తుంది. ఇందుకు కొందరు ఎమ్మెల్యేలు తమ మద్దతు ఇచ్చినప్పటికీ మరి కొంతమంది ఎమ్మెల్యేలు దానికి అంగీకరించలేదని తెలుస్తుంది. చివరికి ఎట్టకేలకు విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎవరన్నది స్పష్టమైనది. పార్టీ అధికారికంగా అధ్యక్షుడు పేరును ప్రకటించింది. పార్టీ సీనియర్ నాయకులు చోడే పట్టాభిరామ్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటన రావడం జరిగింది. గతంలో 2015-19 మధ్య రెండుసార్లు టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి గా పట్టాభిరామ్ పని చేశారు. ఒక విధంగా చెప్పాలంటే అధ్యక్ష పదవికి సీనియర్లకే ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇటీవలే టిటిడి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సభ్యుడు గా పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే పార్టీ రాష్ట్ర స్థాయి పదవి లో ఉన్నారు. నేడు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా నియమించింది. అయితే విశాఖ టిడిపిలో కొంతమంది నాయకులు మొదటి నుంచి కూడా పట్టాభి రామ్ కు ఈ పదవి ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పట్టాభి రామ్ కు మద్దతు ఇచ్చినట్లు సమాచారం. అటు గంటా శ్రీనివాసరావు అలాగే పల్లా శ్రీనివాసరావు లు కూడా తాము సూచించిన వారికి అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రయత్నించినప్పటికీ కూడా ప్రయోజనం లేకుండా పోయింది. అటు కాపు సామాజిక వర్గానికి ఇటు యాదవ సామాజిక వర్గానికి పదవి వస్తుందని భావించారు. కానీ కీలక సామాజిక వర్గానికి చెందిన పట్టాభి రామ్ కు మాత్రమే ఆ అదృష్టం వరించింది. అయితే అధ్యక్ష పదవి నియామకంలో కొందరు ఎమ్మెల్యేలు సూచించిన వారికే పదవులు లభించినట్లు ఎంపీ భరత్ సూచించిన వారికి అవకాశం లేకుండా పోయింది అనేది ప్రస్తుతం ప్రచారం జరుగుతుంది. అయితే ఎంపీ భరత్ కూడా పార్టీ మీద పట్టు ఉన్న వాళ్లను సీనియర్లకు అవకాశం ఇవ్వాలని ఆయన భావించారు. ఈ మేరకు కూడా తన ప్రయత్నాలు చేశారు. కానీ చివరకు ఈ విషయంలో ఎమ్మెల్యేలు నెగ్గారనే తెలుస్తుంది. పట్టాభిరామ్ పార్టీలో బాగా సీనియర్ నాయకుడు, పార్టీని ఏకతాటిపైకి తీసుకురాగల సత్తా ఉన్న సమర్థ నాయకుడు, అందుకే పార్టీ అతనిపై నమ్మకం ఉంచినట్లు తెలుస్తుంది. ఆ నమ్మకంతోనే అతనికి విశాఖ జిల్లా అధ్యక్ష పగ్గాలు అప్పగించినట్లు సమాచారం. రానున్న కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో అధ్యక్ష పదవి చాలా కీలకమైనది. దీనికి తోడు కొన్ని ప్రాంతాలు విశాఖ నగరంలో విలీనం కానుండడంతో విశాఖ నగర పరిధి కూడా పెరిగే అవకాశం ఉంది. కార్పొరేటర్ల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. పోటీలో నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించే బాధ్యతను పార్టీ అధ్యక్షులు చూసుకోవలసి ఉంది. అనుభవ రాహిత్యం ఉన్న వాళ్లకు, పార్టీపై పట్టు లేని వాళ్లకు పదవి ఇస్తే భవిష్యత్తు ఎలా ఉంటుందో ఇప్పటికే పార్టీ అధిష్టానం ఊహించుకుంది. తర్జనభర్జనలు తర్వాత పార్టీ అధిష్టానానికి పూర్తి ఫీడ్ బ్యాక్ అందిన అనంతరం విశాఖ జిల్లా అధ్యక్ష పదవి నియమాకానికి తుది నిర్ణయానికి రావడం జరిగింది. ఈ క్రమంలోనే జిల్లా మొత్తం టిడిపి క్యాడర్ తో ఈ విషయమే చర్చించి, అందర్నీ ఒప్పించి పట్టాభిరామ్ ను ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. కొందరు సీనియర్ నాయకులు కూడా పార్టీ అధ్యక్ష పదవికి చివరి వరకు చాలా ప్రయత్నాలు చేశారు. రాష్ట్రస్థాయిలో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కానీ వారి ఆశలు గల్లంతయ్యాయి. గండి బాబ్జి కి కూడా మరోసారి అవకాశం వస్తుందని అందరూ భావించారు కానీ అది జరగలేదు. ఆయనకు కూడా మరోసారి అవకాశం ఇస్తే బాగుంటుందని అనుకున్నప్పటికీ కూడా అధిష్టానం మాత్రం తన నిర్ణయం తాను తీసుకుంది. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పట్టాభి రామ్ ను ప్రకటించిన తర్వాత చాలా మంది ఆశావహులు అసంతృప్తి చెందారు. గతంలో ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చిన కొందరు నేతలకు ఈసారి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎంపీ భరత్ ఆశించిన సరే అది జరగలేదు. అయితే అధిష్టానం నిర్ణయాన్ని ఆయన సమర్ధించడం జరిగింది. అందరం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని టిడిపి క్యాడర్ చెప్పడం జరిగింది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో ప్రతిపక్షానికి ఒక సీటు రాకుండా అన్ని సీట్లలో అభ్యర్థులు గెలుపొందే విధంగా గట్టిగా ప్రయత్నిస్తామని కేడర్ చెబుతున్నట్లు తెలుస్తుంది. అయితే పట్టాభిరాం అందరికీ బాగా సుపరిచితుడే, అతనికి ఎవరితోనూ వివాదాలు లేవు, అందరితో కలివిడిగా ఉంటూ ఒక కుటుంబ సభ్యుడిగా కలిసిపోతుంటారు. ఈ కారణంగా టిడిపి క్యాడర్ అతనికి అన్ని విధాల సపోర్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. కొన్ని రోజుల వరకు ఫలానా వ్యక్తి అధ్యక్ష పదవి చేపడుతాడంటూ చాలా పుకార్లు వచ్చాయి. ఆ పుకార్లకు ఎట్టకేలకు చెక్ పడింది. ఉత్కంఠకు తెర తీయడం జరిగింది. పట్టాభిరామ్ ను అధ్యక్ష పదవికి నియమించినట్లు అధికారికంగా ప్రకటన రావడం జరిగింది.

# కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

**– జీవీఎంసీ పరిధిలో మంగళవారం 281 ఆక్రమణల తొలగింపు – జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు**





**విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని జోన్ల లో ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా 281 ఆక్రమణలను మంగళవారం తొలగించినట్టు జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ . ప్రభాకర్ రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగర పరిధిలో ప్రజలు సురక్షితంగా ఫుట్ పాతులపై నడక సాగించేందుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో లో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా రోడ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా సురక్షిత రవాణా కోసమై జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ లో భాగంగా అన్ని జోన్లలో రోడ్లపై జంక్షన్లలో ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు.తొలగించిన ఆక్రమణలను ఈ క్రింద పొందుపరచడమైనది.1వ జోన్ పరిధిలో మంగమారిపేట నుండి భీమిలి బీచ్ రోడ్డు వరకు 13 ఆక్రమణలు,2 వ జోన్ పరిధిలో కార్ షెడ్ జంక్షన్ నుండి పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ వరకు 18 ఆక్రమణలు, 3వ జోన్ పరిధిలో రామా టాకీస్ నుండి సత్యం జంక్షన్ వరకు, సత్యం జంక్షన్ నుండి ఏ ఎస్ ఆర్ విగ్రహం వరకు, ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ రోడ్డు నుండి పోర్ట్ స్టేడియం వరకు, ఎన్ఆర్ఐ హాస్పిటల్ నుండి గురుద్వార్ జంక్షన్ వరకు 83 ఆక్రమణలు, 4 వ జోన్ పరిధిలో అగర్వాల్ హాస్పిటల్ నుండి ఎస్టీ ఆంతోనీ స్కూల్ వరకు 33 ఆక్రమణలు, 5 వ జోన్ పరిధిలో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు నుండి రైల్వే న్యూ కాలనీ వరకు 40 ఆక్రమణలు, 6 వ జోన్ పరిధిలో బీసీ రోడ్డు జంక్షన్ నుండి గంగవరం పోర్టు రోడ్డు వరకు, శ్రీనగర్ జంక్షన్ నుండి దుర్గా నగర్ రోడ్డు వరకు, అగనంపూడి జంక్షన్ నుండి విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ వరకు 67 ఆక్రమణలు, వెస్ట్ జోన్ పరిధిలో మల్కాపురం నుండి కోరమండల్ గేట్ వరకు 12 ఆక్రమణలు,8వ జోన్ పరిధిలో వ్యాపకుంట జంక్షన్ నుండి చిన్న ముషిడివాడ జంక్షన్ వరకు 15 ఆక్రమ ణలతో కలిపిమొత్తం 281 ఆక్రమణలు తొలగించడం అయినదని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా జోన్ల కమిషనర్లు, సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అరిలోవ క్రైం పోలీసుల కు గాయాలు..!

**విశాఖ క్రైం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** విశాఖ దారపాలెం జరిగిన దోపిడీ దొంగల కేసులో పోలీసులు విచారణ వేగవంతం చేశారు.ఈ నేపద్యంలో అరిలోవ క్రైం పోలీసులు ఈకేసులో సిసి కెమెరాలు పరిశీలించారు.దారపాలెం నుండి తిరుగు వస్తున్న సమయంలో క్రైం ఎస్సై, కానిస్టేబుల్ వీరెంద్ర ను అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది.దీనితో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు కావడంతో,ఎస్సై కి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.దీనితో హుటాహుటిన క్రైం ఎస్సై కు గాయాలైన ముందు కానిస్టేబుల్ ని దగ్గర లో ఉన్న అపోలో ప్రాథమిక చికిత్స నిమిత్తం చేర్పించారు.అనంతరం సీఐఎసిపి అపోలో కి చేరుకొని ఎస్సై కానిస్టేబుల్ గాయాలైన ఇద్దరు కు సిటి స్కాన్ చేయించారు.అలాగేమ్యాక్సి క్యాబ్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న ఆరిలోవ పోలిసులు విచారణ చేపట్టారు.

# సింహాచల క్షేత్రంలో మ్రోగిన నెలగంట....

## వైభవంగా ధనుర్మాస, వైభవోపేతంగా,ఆధ్యాత్మిక సౌరభంతో ప్రారంభమైంది



**సింహాచలం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** పురాణ ప్రసిద్ధమైన సింహాచల పుణ్యక్షేత్రం సింహాద్రి అప్పన్న సన్నిధిలో మంగళవారం ధనుర్మాస మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా, ఆధ్యాత్మిక సౌరభంతో ప్రారంభమయ్యాయి. సింహగిరి అంతటా భక్తి వాతావరణం వెల్లివిరియగా,ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణలతో, ప్రతిధ్వనించింది.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు ఆలయ సహాయకానిర్వహణాధికారి కె,తిరుమలేశ్వరరావు,పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు , అర్చక స్వాములు, వేద పండితులు ,నాదస్వర వేదమంత్రాలతో మధ్యాహ్నం గం. 1:01 నిమిషాలకు శాస్త్రోక్తంగా 'నెలగంట' ఉత్సవం నిర్వహించారు.స్వామివారి సన్నిధిలో మ్రోగిన నెలగంట శబ్దం ధనుర్మాస ఆగమనానికి ఆధ్యాత్మిక ప్రకటనగా నిలిచి,భక్తుల హృదయాలలో పరమానందాన్ని నింపింది. వేదమంత్రాల ఘోష, నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ధనుర్మాసం అంతటా స్వామివారికి నిర్వహించబోయే ప్రత్యేక సేవలు,నిత్య పూజలు, ఉత్సవాలకు ఇది శుభారంభంగా భావించబడుతోంది. ఈ పవిత్ర





కార్యక్రమంలో ల్యాండ్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఆలయ పర్య వేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, పి.ఆర్.ఓ నాయుడు తదితరులు పాల్గొ ని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ధను ర్మాస శుభారంభాన్ని దర్శించుకుని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు.

# ఫిబ్రవరి 9 నుంచి గీతం దూరవిద్య పరీక్షలు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఈ) ఆధ్వర్యంలో దూర విద్యా విధానంలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న వారికి 2026 ఫిబ్రవరి 9వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. ఏ విధమైన ఆలస్య రుసుము లేకుండా జనవరి 5వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లించి పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాడానికి, పరీక్ష రుసుము చెల్లించడానికి, టైమ్‌టేబుల్ వివరాలకు సి.డి.ఓ.ఇ వెబ్‌సైట్ పరిశీలించాల్సిందిగా సూచించారు.

# క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం

**ఏ యూ ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి**




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** క్రీడలు అడడం వలన ఆరోగ్యం గా ఉంటారని ఏ యూ ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి అన్నా రు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషులు ఇంటర్ కాలిజియట్ కమ్ యూనివర్శిటి హాకీ ఎంపిక, మహిళాలు ఏ యూ జట్టు హాకీ ఏంపిక లు ను ఏయూ ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం క్రీడా ప్రాంగణంలో మంగళవారం జరిగింది. ఈ హాకీ పోటీలను హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి, డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ్ మోహన్ ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా ప్రొఫెసర్ పల్లవి మాట్లాడుతూ నేషనల్ గేమ్ హాకీ మహిళా జట్టు ప్రతీ ఏడాది యూనివర్సిటీ పోటీల్లో పాల్గునడం జరుగుతుంది ని తెలిపారు. ఈ సందర్బంగా వివిద కళాశాల నుంచి వచ్చిన క్రీడా కారులను అభినంది%శీ%చారు. ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ్ మోహన్ మాట్లాడుతూ ఇక్కడ ఎంపికై న క్రీడాకారులు సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఆడతారన్నారు. పురుషులు, మహిళల క్రీడాకారులు రెండు వందలకు పై గా పాల్గొనడం జరిగిందిని తెలిపారు. ఆంధ్రాయూనివర్శిటీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఈ ఏడాది క్రీడలు వర్సిటీలో జరగడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, లంక పల్లి బుల్లయ్య కళాశాల ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మన్ రెడ్డి, నక్కపల్లి జి డి సి కళాశాల పిడి దుర్గారావు, హాకీ కోచ్ పీటర్, ఏ యూ ఫీజికల్ ఎడ్యుకేషన్ ఫాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, ఉదయ్, ఎంపీడ్ విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 3వ జోన్ లో ఈ నెల 23న బహిరంగ వేలం



**విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలో ఖాళీగా వున్న షాపు రూములకు, కమ్యూనిటీ హాల్ నకు డిసెంబర్ 23న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో గల యం.వి.పి కాలనీ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.10,11,12,13,14,15,16 లకు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.09, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.06, బి.టి.ఆర్ కాలనీ, రెల్లివీధి లో గల కమ్యూనిటీ హాల్ కు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చేందుకు ఈ నెల 23న జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.




## రామస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



**నెల్లిమర్ల, డిసెంబరు 16, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. దేవాలయంలో ప్రాతఃకాలార్చన, బాలభోగం, యాగశాలలో సుందరకాండ హవనం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ధనుస్సులో రవి ప్రవేశించిన సమయంలో స్వామివారికి విశేష ఆరాధన చేశారు. తరువాత దేవాలయం తూర్పు రాజ గోపురంలో నెల గంట ఏర్పాటు చేసి మోగించారు. కార్యక్రమాన్ని ఆలయ ఈఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# న్యాయం జరిగే వరకూ దీక్ష విరమించేదే లేదు

### – డీఎస్పీ ముందు తేల్చి చెప్పిన సిద్ధార్థనగర్ కాలనీవాసులు



**భోగాపురం, డిసెంబర్ 17 (మేజర్ న్యూస్) :** తమకు న్యాయం జరిగే వరకూ దీక్ష విరమించేదే లేదని, ఎవరు ఎన్ని చెప్పినా తమకు జరిగిన అన్యాయం పూడ్చలేనిదని డీఎస్పీ ఆర్.గోవిందరావు ముందు సిద్ధార్థ నగర్ కాలనీవాసులు తేల్చి చెప్పారు. గత పది రోజులుగా భోగాపురం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కాలనీవాసులను పరామర్శించి దీక్షను స్వచ్ఛందంగా విరమించుకోవాలని వారిని కోరారు. డీఎస్పీ తో పాటు ఎస్సైలు పాపారావు, సూర్య కుమారి, ఎంపీడీవో స్వరూపారాణి సైతం నచ్చ చెప్పినప్పటికీ ససే మిరా అంటూ తేల్చి చెప్పడంతో అధికారులంతా అక్కడినుంచి వెనుదిరిగారు.

## ఎల్ కోట మోడల్ స్కూల్‌లో జిల్లా జలస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు



**లక్క వరపు కోట, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఎల్ కోట మోడల్ స్కూల్ ఆవరణలో మంగళవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఎల్.కోట మండల కోఆర్డినేటర్ పి.వెంకట్రావు, గాడి రవి కుమార్, మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జిల్లా బ్యాడ మెంటేన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించడం జరిగింది . దీనిలో జిల్లా మొత్తం నుండి 17 పాఠశాల నుండి 173 మంది క్రీడాకారులు అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాల్లో బాలబాలికలు పాల్గొన్నారు ఈ పోటీ లకు ఎల్ కోట మండలం ఎంఈఓ1 సి ఎచ్ కుర్మా రావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాస్టారు ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి జి లక్ష్మణరావు జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి విజయలక్ష్మి ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఇందులో 30 మంది బాలురు 30 మంది బాలికలు ఎంపికయ్యారు వీరు త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఎస్ కోట నియోజకవర్గ కోఆర్డినేటర్ మరియు చందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలియజేశారు.

## కిమిడి నాగార్జునికి అభినందనలు తెలిపిన రామకృష్ణ రాజు



**మెరకముడిదాం డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** యువనేత చీపురుపల్లి మాజీ నియోజక ఇంచార్జి, ప్రస్తుత జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, డిసిసిబి అధ్యక్షులు కిమిడి.నాగార్జునకు రెండోసారి టీడీపీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం పట్ల మెరకముడిదాం టీడీపీ సీనియర్ నాయకుడు పెనుమత్స. రామకృష్ణ రాజు హర్షం వ్యక్తం చేసారు. నాగార్జున పార్టీ అధ్యక్షుడుగా రెండో సారి నియ మితులైనందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఐటీ, మరియు విద్యాశాఖ మాత్యులు లోకేష్ బాబు కు రామ కృష్ణ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగార్జున పార్టీ ఇంచార్జిగా చీపురుపల్లి నియోజక వర్గంలో 2019-25 మధ్యకాలంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు గుర్తించి, ముఖ్యమంత్రి రెండోసారి విజయ నగరం జిల్లా అధ్యక్షుని బాధ్యతలు అప్పగించారని అన్నారు . నాగార్జున పార్టీ కార్యకర్తలకు ఎప్పటిలాగే అండగా ఉండాలని ఈ సందర్భంగా రామకృష్ణ రాజు ఆశా భావం వ్యక్తం చేశారు.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ చారిత్రాత్మక ఘట్టం

### – ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరే, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** జిఎంఆర్, మాన్సస్ విద్యాసంస్థలు ద్యాసంస్థలు సంయుక్తంగా ఏవియేషన్ ఎడ్యుసిటీ ఒప్పందం –చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే మాధవి అన్నారు . విశాఖపట్నం ప్రజా దర్బార్ కు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలతో కలిసి లోకం నాగ మాధవి మంగళవారం ఘన స్వాగతం పలికారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జిఎంఆర్, మానస విద్యాసంస్థలు ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు. ఇటువంటి చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకోవడం వలన విద్యా రంగంతో పాటు ఏవియేషన్ రంగం కూడా పూర్వ అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి రంగాల్లో ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుంది అన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. అన్నారు. విచారంగానికి పూసపాటి వంశీయులు అందించిన ఉదారత చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కూడా పాల్గొన్నారు.

## ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు



**బొబ్బిలి, డిసెంబర్ 16: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో మంగళవారం ధనర్మాస ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్యుడు మద్యాహ్నం 12:50 సమయంలో ధనుస్సు రాశిలో ప్రవేశించిన సందర్భంగా ధనుస్సంక్రమణం లేదా ధనుర్మాసం ఏర్పడుతుంది. గ్రామపెద్దలు వేంకటేశ్వర దేవాలయ అర్చకులు కళ్యాణస్వామి ధర్మప్రచారకులు ధూపంవాసు సంయుక్తంగా శాస్త్రోక్తంగా పూజలు చేసి నెలగంటు పెట్టారు. నేటినుంచి వేకువజామున నగర సంకీర్తనతో మేలు కొలుపులతో సంక్రాంతి లక్ష్మిని స్వాగతించి అందరికీ సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు.

# బాల్య వివాహాలు వద్దు.. ప్రాణం మీదకు తెచ్చుకో వద్దు..!

### – చీపురుపల్లి ఐసీడీఎస్ పిఓ పి.నాగమణి



**మెరకముడిదాం డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు చేసి ప్రాణం మీదకు తెచ్చుకో వద్దని చీపురుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని పి. నాగమణి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని బాల్యవివాహాల రహిత మండలం గా తయారు చేయాలి ఆమె కోరారు.బాల్యవివాహాలును అరికట్టే దిశగా మంగళవారం మండల స్థాయి బాల్య వివాహ నిషేద అధికారుల సమావేశం స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సి.డి.పి.ఓ పి.నాగమణి మాట్లాడుతూ బాల్యవివాహ పర్యవేక్షక కమిటీ సభ్యులకు బాల్యవివాహాలు జరగకుండా చూసేందుకు, పెళ్లిళ్ళ సమాచారాన్ని అప్పుడప్పుడు పరిశీలించే విధంగా పద్దతులు పైనా మరియు పాఠశాలలు, కాలేజీలలో జరిగే అవగాహన కార్యక్రమాలు గురించి వివరించారు. అనంతరం ఇన్చార్జ్ ఎం.పి.డి.ఓ సుధాకర్ పట్నాయక్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వలన బాల బాలికలు ఉన్నత చదువు కొనసాగించ లేక శారీరక, మానసిక ,ఆర్ధిక పరమైన ఇబ్బందులు కు గురిఅవుతున్నారని అన్నారు. మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టరు బి.పూజ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం వలన యుక్త వయస్సులో నే బాలికలు గర్భం దాల్చడం వలన బిడ్డ అనారోగ్యంగా పుట్టడం మే కాకుండా శిశువు ఎదుగుదల కూడా సరిగా ఉండదన్నారు. అనంతరం ఎన్.జి.ఓ ఝాన్సి బాల్యవివాహాలు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్ సూపర్వైజర్స్ టి.శ్రీదేవి, సి.హెచ్.కృష్ణవేణి, సి.హెచ్.ఓ ఆర్.రామారావు మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నగేష్ కుమార్



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు యూనియన్ జిల్లా అధ్యక్షునిగా మరుపల్లి నగేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ మంగళవారం తెలిపారు. పట్టణంలో నటరాజ్ కాలనీకి చెందిన ఈయన సుమారు 20 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా వివిధ హోదాల్లో పని చేశారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయుల వద్ద ఇప్పటికే మంచి పేరు ఉందన్నారు. ఈయన ఎంపికపై జిల్లాలో ఉన్న పలువురు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# అందరి సహకారంతోనే విజయవంతం

**- యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య**



**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** వైకాపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, నియోజకవర్గ ప్రజల సహకారంతోనే కోటి సంతకాల సేకరణ, ర్యాలీ విజయవంతమయ్యాయని వైకాపా యువ నాయకుడు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. అందుకే వారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారన్నారు. ఈ కారణంగానే జిల్లాలో అత్యధికంగా నరసన్నపేట నియోజకవర్గంలోనే 60 వేల సంతకాలను నమోదు అయ్యాయన్నారు. దీనివెనుక పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. పోలీసులను ప్రయోగించి ర్యాలీని అడ్డుకోవడానికి అధికార పార్టీ నానా తంటాలు పడిందన్నారు. అయినా పార్టీ శ్రేణులు, ప్రజలు ఎక్కడా వెనక్కు తగ్గకుండా ర్యాలీకి పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు ప్రకటించారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, లోకేష్ లకు కనువిప్పు కలగాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చి జగన్ మరోమారు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అధికార పార్టీకి కూడా ఈ విషయం అర్థమైందని, అందుకే వైకాపా నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడమే కాకుండా అక్రమంగా కేసులు పెడుతున్నారన్నారు. వీటికి భయపడేది లేదని, కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# వినూత్న పద్ధతిలో రైస్ మిల్లర్ల మోసం

**- కంప్యూటర్ కాటాల్లో కిరికిరి - ఖాళీ వాహన బరువుల్లో తేడాలు - వందల కేజీలు కొల్లగొడుతున్న వైనం**

**- మోసాన్ని పసిగట్టిన రైతులు - అధికారుల చర్యలు చేపట్టాలని వినతి**




**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్ల కొత్త కిరికిరి, గతం కంటే భిన్నంగా రైతుల నుండి దోపిడీ కంప్యూటర్ కాటాలతో మోసాలు, ఒక్కొక్క రైతు నుండి వందల కేజీల ధాన్యం దోపిడి, వినూత్న దోపిడీపై రైతుల ఆందోళన. కోట్లలో కొల్లగొడుతున్న వైనం. వాహనాల బరువుతో రైతులకు పంగనామాలు, వే బ్రిడ్జి లో జరుగుతున్న మోసంపై రైతులు ఆందోళనలో రైతులు. నరసన్నపేట పట్టణంలో ఒక రైస్ మిల్లకు ధాన్యం తీసుకెళ్లిన ట్రాక్టర్ వివరాలు పరిశీలిస్తే మోసం సంఘటన బయటపడింది. జమ్ము గ్రామానికి చెందిన ఒక రైతు సమీపంలోని రైస్ మిల్లుకు ట్రాక్టర్ తో తరలించిన ధాన్యము బరువును వే బ్రిడ్జి నుండి తీసుకున్నారు. అనంతరము ఖాళీ ట్రాక్టర్ బరువు తీసుకుని పరిశీలించి అవాక్కయ్యాడు. ఈనెల 1వ తేదీన ఖాళీ ట్రాక్టర్ బరువు 3675 కేజీలు నమోదు చేసిన కంప్యూటర్ కాటా, 12వ తేదీన ఖాళీ ట్రాక్టర్ బరువును 3775 కేజీలు నమోదు చేయడంతో సుమారు 100 కేజీల ధాన్యం కోల్పోయినట్టు కనుగొన్నాడు. ఒక్క పర్యాయానికి 100 కేజీల ధాన్యం కోల్పోవాల్సి వచ్చిందని గ్రహించాడు.మోసాన్ని పసిగట్టి లబో దిబోమన్నాడు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ఇలాంటి సంఘటనలు అన్ని రైస్ మిల్లల్లోనూ జరుగుతున్నాయని, రైతుల నుండి కోట్లాది విలువ చేసే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొల్లగొడుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కంప్యూటర్ కాటాల్లో జరుగుతున్న మోసాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గత సమావేశం నిర్ణయాల అమలు ఎక్కడ....?

**- చర్చలతోనే సరి - చర్యలు శూన్యం - అక్రమ కట్టడాలపై సభ్యుల సూటి ప్రశ్నలు - నోటీసులు ఇచ్చాం ఈవో**



**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ బురల్లి శంకర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలపై సభ్యులు పలు ప్రశ్నలు సంధించారు. సరైన సమాధానం రాకపోవడంతో సమావేశం మరోసారి నిర్ణయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. వార్డు సభ్యులు రఘుపాత్రుని శ్రీధర్, బంకుపల్లి లోకనాథ్ శర్మ గ్రామపంచాయతీలో జరుగుతున్న పలు ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై ప్రశ్నించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇన్చార్జి ఈవో పీ. ద్రాక్షాయిణి సమాధానమిస్తూ,అక్రమ నిర్మాణదారులకు నోటీస్ లు ఇచ్చామని, సూడా పరిధిలోకి రావడం వల్ల అడ్డుకున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయని సమాధానమిచ్చారు. రెవెన్యూ శాఖ ఆక్రమణలను అడ్డుకోవాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలియజేశారు. చెరువు గర్భాల్లో జరుగుతున్న నిర్మాణాలపై సభ్యులు ప్రశ్నించారు. ఇందిరా నగర అపార్ట్మెంట్, సాదు రామ్మోహన్ ఆసుపత్రి నిర్మాణం, హరికృష్ణ షాపింగ్ మాల్ నిర్మాణాలపై సభ్యులు ప్రశ్నించారు. నోటీసులు ఎంతమందికి ఇచ్చారో తెలియజేయాలని,గృహ అనుమతుల పొంది వాణిజ్య అవసరాలకు ఉపయోగించుకుంటున్న భవణ నిర్మాణదారులపై ఎటువంటి చర్యలు చేపట్టారో తెలియజేయాలని ఉప సర్పంచ్ కృష్ణ బాబు ప్రశ్నించారు. కొంతమంది నోటీసులు తీసుకోలేదని ఈవో సమాధానం ఇచ్చారు. కుక్కలు పందులు స్వైర విహారం పై సభ్యులు ప్రశ్నించారు. పందుల స్వైర విహారంపై చర్యలు చేపడతామని ఇవి అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఇంటింట చెత్త సేకరణలో జరుగుతున్న అలసత్వం, మేస్త్రీల పనితీరుపై ఉప సర్పంచ్ కృష్ణ బాబు సూటిగా ప్రశ్నించారు. నరసన్నపేట పట్టణంలో పలు వీధులలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని, చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు గ్రామపంచాయతీ పాలకవర్గానికి సూచించారు. ఈ సమావేశం నందు వార్డు సభ్యులు పొట్నూరు కృష్ణ ప్రసాద్, కోరాడ చంద్ర భూషణ్ గుప్తా, పలువురు వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాలకూ సమున్నత ప్రాధాన్యత

**- టెక్కలి ఇండోర్ మైదానానికి మహర్దశ**

**- చ్చెన్నాయుడు చొరవతో క్రీడాకారులకు మౌలిక వసతుల కల్పన**

**- మైదానం అభివృద్ధికి తొలి విడతగా 39లక్షల రూపాయలు మంజూరు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అన్ని రంగాలకూ కూటమి ప్రభుత్వం సమున్నత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా టెక్కలి ఇండోర్ స్టేడియంకు మహర్దశ కల్పించేందుకు నిర్ణయించి, తదనుగుణంగా పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో గతం కన్నా భిన్నంగా ఇప్పటి దాకా ఉన్న నిర్లక్ష్యాన్ని తరిమికొడుతూ.. కొత్త వెలుగు రేఖలు వచ్చే విధంగా ఇండోర్ స్టేడియం పనులకు నిధులు కేటాయించింది. దీంతో ఇక్కడి క్రీడాకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మాటలు చెప్పి పనులు చేయకుండా కాలక్షేపం చేయడం కాదని పాలన అంటే ఇచ్చిన మాట నిలబెట్టుకునే నైజానికి తార్కాణమని చాటి చెబుతూ.. మంత్రి అచ్చెన్న సంకల్పిస్తున్నారు. సంకల్పానికి అనుగుణంగా కూట నారా చంద్రబాబు నాయుడును ఒప్పించి నిధులు తీసుకుని వస్తున్నారు. ఇందులో భాగంగా తొలి విడతగా 39లక్షల రూపాయలు మంజూరు చేయించి తన నిబద్ధత చాటుకున్నారు. మొత్తం పనులకు సంబంధించి 75 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించారు. తొలి విడత నిధులతో త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం పనులతో ఇక్కడి క్రీడాకారులలో ఆశలు రేగుతున్నాయి. తమ ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ తీసుకుంటూ ఎప్పటికప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తీసుకుని రావడంలో సఫలీకృతం అవుతున్నారని ఇక్కడి నియోజకవర్గ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎస్.ఎ.పిఅధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

# గంజాయి అక్రమ రవాణాను నిరోధిద్దాం..

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**శ్రీకాకుళం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** గంజాయి నిర్మూలన, వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, అనర్ధాలు పై ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించే దిశగా సాగుతున్న అభ్యుదయం సైకిల్ యాత్ర శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశించిన రెండువ రోజు మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద చేరుకుంది. ఈ కార్యక్రమానికి, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ,శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి వంటి మత్తు పదార్థాలు నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడుతుందని అన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమం అనంతరం వివిధ శాఖల స్టాల్స్ నిర్వాహకులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, ఫ్లాష్ మాబ్ సిబ్బంది, ఎన్ సి సి సిబ్బంది, కళాకారులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అను పలువురుకి రేంజ్ డీఐజీ జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి హెచ్ తిరుపతి నాయుడు, అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, డి సి ఎం చైర్మన్ అవినాష్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏ బి వి పి ఏ యూ నూతన కమిటీ



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్రా యూనివర్సిటీ 2025-26 వ సంవత్సరానికి గాను నూతన కమిటీ ఎన్నుకోబడింది. ఈ కమిటీలో 40 మంది సభ్యులు ఉంటారు. అధ్యక్షుడు: వెంకయ్యనాయుడు ఆర్కియాలజీ విభాగం కార్యదర్శి: భార్గవ్ (బీటెక్ సి ఎస్ ఈ, - ఉపాధ్యక్షులు: కుమారి అనుష న్యూక్లియర్ ఫిజిక్స్, నాగార్జున ఎకనామిక్స్ విభాగం ఉమ్మడి కార్యదర్శులు:. సిద్ధార్థ్ బీటెక్ హరిణి స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ తదితరులు వున్నారు.

## డి ఈ ఓ కార్యాలయం ఎదుట ధర్నా

**- అక్షయ పాత్రకు మధ్యాహ్న పథకం ఇవ్వద్దు**

**- ఎం డి ఎం కార్మికులు ఆందోళన**



**ఆరిలోవ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మధ్యాహ్న భోజనం పథకం అక్షయ పాత్ర కు ఇవ్వడం అన్యాయమని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మంగశ్రీ అన్నారు.అక్షయ పాత్ర కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ,బకాయి బిల్లులు చెల్లించాలని కార్మికులు సి ఐ టీ యు ఆధ్వర్యంలో డీ ఈ ఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం మంగశ్రీ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా కష్టపడి పని చేస్తున్న గుర్తింపు లేదని అన్నారు.కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుభ్రంగా వంట చేసి వేడిగా వడ్డిస్తున్న కార్మికులకు కాదని చేయ పాత్రకు ఇవ్వడానికి బలవంతంగా సంతకాలు చేయించడం అన్యాయం అని అన్నారు.సంతకాల్టుయించిన పత్రాలు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అక్షయ పాత్రకు ఇవ్వడం వెంటనే ఆపాలని కోరారు.. 9, 10 తరగతి లకు ఇవ్వవలసిన బకాయి బిల్లులు,నవంబరు నెల వేతనం ఇవ్వాలని కోరారు. ధర్నా అనంతరం డీ ఈ ఓ ప్రేమ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఎన్ సీతా భవాని,కే సావిత్రి, ఎస్ కే సలీం బీబీ,టీ రమ దేవి,టీ నాగరత్నం పాల్గొన్నరు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఏడువాక, కెల్లా



**ఆరిలోవ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13 వ వార్డు, భగత్ సింగ్ నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలమేరకు వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కెల్లా సత్యనారాయణ కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలు అభివృద్ధి పనుల విషయమై శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి కార్పొరేటర్ కెల్లా సునీత కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధానకార్యదర్శి తురకపూడి బాలస్వామి, తూర్పునియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, తెలుగుయువత అధ్యక్షులు వడిశెల శ్రీను,స్థానిక సంఘం అధ్యక్షులు చిన్నారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయికుమార్ గుప్పెట్లో టౌన్ ప్లానింగ్..?

- **కాకాని నగర్ లో అక్రమ నిర్మాణాల జాతర**
- **విజయనగరవాసి కాకాని నగర్లో అక్రమ నిర్మాణాలు**
- **ఎమ్మెల్యే కొ ప్యాకేజ్, కార్పొరేటర్ ఒక ప్యాకేజ్**

**గోపాలపట్నం, డిసెంబర్16, మేజర్‌న్యూస్** :జీవీఎంసీ,జోనల్ కార్యాలయం,8వ పట్టణ ప్రణాళిక కార్యాలయం వేపగుంట పరిధిలోగల సచివాలయం సంఖ్య 475,హరిప్రియ క్లస్టర్, కాకానినగర్,90వ వార్డు లైన్ నెంబర్:17,లో అనాధికారిక అక్రమ నిర్మాణాలు జరిగాయి.ఈ నిర్మాణానికి ఐదు అడుగుల రోడ్డు లేదు సింగిల్ యూనిట్ అనుమతులతో ఫ్లోర్ కి రెండు యూనిట్లు చొప్పున 8 యూనిట్లు మరో ప్రక్క నిర్మాణానికి 8 యూనిట్లు మొత్తముగా 16 యూనిట్లు నిర్మాణాన్ని జరిపి ఉన్నారు.ఈ మొత్తం నిర్మాణానికి ఎటువంటి ప్లాను లేదు 119 జిఓ అతిక్రమిస్తూ నిర్మాణాన్ని కొనసాగించారు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అనుచరులు ఈ నిర్మాణాన్ని దగ్గరుండి జరిపించారని కార్పొరేటర్ పూర్తి సహకారం అందించారని స్థానికులు మండిపడుతున్నారు. స్థానికంగా ఉండి ఓటు హక్కు కలిగి ఉన్నవారికి సహాయపడని నాయకులు అధికారులు ఎక్కడినుండో విజయనగరం నుండి వచ్చిన స్థానికేతరులకు ఎందుకింత వత్తాసు పలుకుతున్నారు కారణం ముడుపులు ఓట్లేసిన వారికి సహాయ పడని నాయకులు డబ్బులు ఇస్తే చాలు ఏ ప్రాంతం వారైనా రెడ్ తివాసి పరిచి మరీ అక్రమ నిర్మాణాలు చేసుకునేందుకు వెసులుబాటు కలిగిస్తున్నారు జీవీఎంసీ అధికారులు సైతం అటుపక్క చూడకుండా కళ్ళు మూసేందుకు కరెన్సీ కాగితాలతో కప్పేస్తున్నారు పూర్తిగా అక్రమంగా నిర్మించిన అదనపుంతస్తు పూర్తి రంగులతో తీర్చిదిద్ది ఒక ఫ్లాట్ 50 లక్షలు పైగానే అమ్మేస్తున్నారు సదరు బిల్డర్ సాయికుమార్ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడు టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోగా బిల్డర్ సాయి కుమార్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు తూతూ మంత్రపు చర్యలు తీసుకొని చిన్నచిన్న రంధ్రాలు పెట్టారు నిర్మాణాన్ని మొత్తాన్ని పూర్తి చేసి లక్ష రూపాయల విక్రయాలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణం ఇప్పుడు పూర్తిగా సక్రమమా తెలియపరచాలని ప్రజలు ప్లానింగ్ అధికారులను అడుగుతున్నారు మీరు చర్యలు తీసుకున్న రంధ్రాలు మాత్రమే అక్రమమా నిర్మాణంలో జరిగిన అదనపు నిర్మాణం మొత్తం అక్రమమా మొత్తం అక్రమ నిర్మాణం మైనప్పుడు నిర్మాణం మొత్తం ఎందుకు కూల్చలేదు తీసుకున్న ముడుపులకు న్యాయం చేసి మరల నిర్మాణం







చేసుకునేందుకు వెసులుబాటు టౌన్ ప్లానింగ్ అధికారుల కల్పించరా రంధ్రాల మూయకుండా మొత్తం నిర్మాణం పూర్తి చేశారు ప్లానింగ్ వారు మౌనవహించడం వెనక లక్షల రూపాయలు ప్యాకేజీ ఉందని ఎమ్మెల్యే కార్పొరేటర్ సహాయ సహకారాలు ఉన్నాయని దీనికి నిదర్శనమే ఈ నిర్మాణమైన అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ ఇటువంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక కమిషనర్ డిమాండ్ చేస్తున్నారు.

# గుడివాడ వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దుష్ప్రచారం



**విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** గుడివాడ అమర్ నాథ్ వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతు ఐటీ పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి ఉద్యోగాలు, ఆదాయం వస్తాయన్న సత్యాన్ని కోడిగుడ్డు మంత్రి అమర్నాథ్ కావాలనే విస్మరిస్తున్నారన్నారు.సత్వ సంస్థకు భూమి కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారమే జరిగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని అన్నారు. రియల్ ఎస్టేట్ అని ముద్ర వేయడం ద్వారా పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రూ. 2.66 లక్షల కోట్ల అప్పులు చేసింది జగన్ ప్రభుత్వం, ఆ అప్పులతో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఇప్పుడు అభివృద్ధి మొదలైతే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారు. జగన్ పాలనలో ప్రజా ఆస్తులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో రాష్ట్ర ప్రజలకు తెలుసని, అవినీతి, అప్పులు, విధ్వంసం తప్ప వైసీపీ పాలనలో ఏమీ జరగలేదని అన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధిని అడ్డుకునే వారి ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారని, మెరుగైన విద్యకు పీపీపీ నే ఉత్తమమ ని పార్లమెంటరీ స్థాయి సంఘ స్పష్టం చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ కట్టాడు కానీ ఒక్క మెడికల్ కాలేజ్ కూడా కట్టలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# మందుబాబులకు పెందుర్తి పోలీసులు వార్నింగ్...

- **బహిరంగంగా మద్యం సేవిస్తే అరదండలు తప్పవు**
- **ఇక నుండి నిత్యం డ్రోన్ లతో నిఘా**
- **ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**సిఐ సతీష్ హెచ్చరిక**



**పెందుర్తి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** బహిరంగంగా ప్రదేశంలో విచ్చలవిడిగా మద్యపానం, ధూమపానం భారీ తెగించి చేస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పెందుర్తి సీఐ సతీష్ వర్నింగ్ ఇచ్చారు.పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో,ప్రజా శాంతి, భద్రత, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా, ఓపెన్ డ్రింకింగ్ (బహిరంగ మద్యం సేవనం) మరియు బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసిన వారిపై కట్పా యాక్ట్ మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని హెచ్చరించారు.ఇప్పటికే ఈ ఏడాది లో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 3071 ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**నెలవారీగా కేసుల వివరాల జాబితా..** జనవరి: 171 కేసులు,ఫిబ్రవరి: 199,మార్చి: 219,ఏప్రిల్: 283,కట్పా యాక్ట్ కింద - 59 కేసులు,వాటి జరిమానా 11,800, మే: 313 కేసులు కట్పా - 106 కేసులు,జరిమానా 21,200, జూన్: 226 కేసులు కట్పా - 48 కేసులు, జరిమానా 9,600.జూలై: 324 కేసులు కట్పా యాక్ట్ కింద - 136 కేసులు,జరిమానా 27,000.ఆగస్టు: 309 కేసులు కట్పా - 125 కేసులు, జరిమానా 24,500. సెప్టెంబర్: 236 కేసులు కట్పా 29 కేసులు,జరిమానా 4,500, అక్టోబర్: 337 కేసులు కట్పా 116 కేసులు,జరిమానా 15,500, నవంబర్: 278 కేసులు కట్పా 89 కేసులు, జరిమానా 9,500, డిసెంబర్ 15 వరకు: 176 కేసులు కట్పా 39 కేసులు, జరిమానా 5,300 విధించారు.మొత్తం గా బహిరంగ మద్యపానంపై 2126 కేసులు.. టౌన్ నేయుసేన్స్ యాక్ట్ ప్రకారం: 198 కేసులు కట్పా యాక్ట్ : 747 కేసులు కట్పా,జరిమానాలు కలిసి మొత్తం 1,28,900.. గ్రాండ్ టోటల్: 3071 కేసులతో వసూళ్లు చేసి హెచ్చరించమని సీఐ సతీష్ తెలిపారు. ఇక పై పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ధూమపానం చేయడం చట్ట విరుద్ధం కావడంతో, ఇటువంటి చర్యలపై ఇకముందు కూడా కఠిన చర్యలు కొనసాగించబడతాయి. ప్రజలు స్వచ్ఛందంగా చట్టాలను పాటించి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరడమైనది.




# స్థానిక ఎంపీడీవో చిన్నారావు

**అచ్యుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆధార్కు సంబంధించిన అన్ని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చిన్నారావు పిలుపునిచ్చారు. మండలంలో ఈనెల 16 నుంచి 24, వరకు ఆధార్ క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు తెలిపారు. మండలంలోని అచ్యుతాపురం, హరిపాలెం, దోసూరు, పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ ఆధార్ క్యాంపులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్యాంపుల ద్వారా కొత్త ఆధార్ నమోదు, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అప్డేట్, బయోమెట్రిక్ సవరణలు తదితర సేవలు అందుబాటులో ఉంటాయని ఎంపీడీవో వివరించారు. అవసరమైన గుర్తింపు పత్రాలు తీసుకొని నిర్దీత తేదీల్లో సంబంధిత పాఠశాలలకు హాజరై సేవలు పొందాలని సూచించారు. ప్రజలకు సులభంగా సేవలు, అందించాలనే లక్ష్యంతో ఈ క్యాంపులను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో చిన్నారావు కోరారు.



## రెవెన్యూ డివిజన్ మార్పుపై స్పందించిన జిల్లా మంత్రి రవీంద్రకు కృతజ్ఞతలు

**: భీమరశెట్టి శ్రీను**

**మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే ఉండేలా అనకాపల్లిలో జరిగిన డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టమైన హామీ ఇచ్చినందుకు మునగపాక మండలం తరపునప్రజలందరూ కృతజ్ఞతలు, కూటమి ప్రభుత్వానికి అభినందనలు అని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, గత వైసిపి ప్రభుత్వం లో అనకాపల్లి అచ్యుతాపురం గోతులు రోడ్లతో, చాలా ప్రమాదాలు జరుగుతున్నప్పుడు, అచ్యుతాపురం జంక్షన్ లో మండుటెండలో మోకాళ్ళపై రోడ్డుపై నిరసన చేసి,విజయం సాధించిన, విషయం గుర్తు చేశారు, ఇప్పుడు కూడా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మునగపాక మండలం పై ఉన్న అభిమానంతో యధావిధిగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉండేలాగా కృషి చేశారని గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు, ఇది ప్రజా విజయమని కూటమి ప్రభుత్వం నిదర్శనం అని అన్నారు.



# జిల్లాలో 9.46 కోట్ల విలువగల ధాన్యం సేకరణ

**: జాయింట్ కలెక్టర్ జాహ్నవి**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 1428 మంది రైతులు నుండి 9.46 కోట్ల విలువ గల 3988.320 మెట్రిక్ టన్నులు ధాన్యమును సేకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ జాహ్నవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 6.92 కోట్ల రూపాయలను 1179 మంది రైతులకు చెల్లించడం జరిగిందని అన్నారు 73% చెల్లింపులు 24 గంటల్లోపే చేయడం జరిగిందని అన్నారు .మిగిలిన 2. 54 కోట్ల రూపాయలు బ్యాంకు బ్రాంచ్ ప్రాసెస్ ద్వారా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము రైతు సోదరులకు తమ ధాన్యానికి మద్దతు ధర అందించుట కొరకు నిబద్ధతతో కూడిన ఏర్పాట్లు అనగా గోనె సంచులు రవాణా వాహనాలు మరియు తార్పాలిన్ లు అందించడం జరిగిందని అన్నారు. రైతులకు వారి ధాన్యం విక్రయించుటలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా జిల్లా కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 8008901584 ను సంప్రదించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24గంటల లోపు నాణ్యతకు తగ్గ మద్దతు ద్వారా పొందవలసిందిగా కోరుతున్నామని అన్నారు. జిల్లాలో 65 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .దళారులను నమ్మి రైతులు తక్కువ ధరకుతమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని ప్రభుత్వ ధాన్యము సేకరణ కేంద్రాలను సంప్రదించి రైతులు ప్రభుత్వ సేవలు ఉపయోగించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

# భూసేకరణ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే..!

**- రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలి..!**

**- రైతు కూలీ సంఘం డిమాండ్**




**అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో ప్రభుత్వ భూ సేకరణ విధానాలకు వ్యతిరేకంగా, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఇనాం భూమి సమస్యలు, సాగునీటి సమస్యలు పరిష్కారానికై డిమాండ్ చేస్తూ, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా సదస్సును మంగళవారం నిర్వహించారు. సదస్సుకు ముందుగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 200 మంది రైతులు, వ్యవసాయ కూలీలతో, అనకాపల్లి పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నుండి నెహ్రూ చౌక్, రాజా థియేటర్ మీదుగా రోటరీ కళ్యాణ మండపం వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు అధ్యక్షత వహించారు. రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని, కార్మికులను, పీడిత ప్రజలను దోపిడీ చేసే విధానాలను వేగవంతం చేస్తున్నాయన్నారు. దానిలో భాగంగానే పచ్చని పంట పొలాలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నాయని వాపోయారు. అనకాపల్లి జిల్లాలో దశాబ్దాల కాలం పాటు రైతులకు, కార్మికులకు ఉపాధిని చూపించిన వ్యవసాయాధారిత షుగర్ ఫ్యాక్టరీలను మూసేశారని, గూగుల్ డేటా సెంటర్, బల్క్ డ్రగ్ పార్కులు, ఫార్మా సిటీలు, హైడ్రో పవర్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల పేరుతో ప్రజల భూములను లాక్కుంటున్నారని, ప్రజల ఆస్తి అయిన లక్షల కోట్ల విలువచేసే స్టీల్ ప్లాంట్ ను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఇంకా భూమి, నీరు, గాలి, ఖనిజ, సహజ వనరులన్నింటిని సంపన్న వర్గాలకు కట్టబెట్టడమే పనిగా పెట్టుకున్నారని, ఇక భవిష్యత్ తరాలకు ఏమి మిగలదని, ఈ విధానాలను రైతులు, శ్రామిక ప్రజలు చూస్తూ ఊరుకోవడానికి వీల్లేదని అన్నారు, అనకాపల్లి ప్రాంతంలో రైతాంగం గతంలో భూ సమస్యలపై, సాగునీటి సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన పోరాట చరిత్ర ఉందని, ప్రజలంతా ఐక్యంగా పోరాడినప్పుడే పాలకుల దోపిడీ విధానాలను నిలువరించగలుగుతామన్నారు. రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ "మనం ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్లమెంట్లు, అసెంబ్లీలలో రైతులకు, కార్మికులకు సామాన్య ప్రజలకు వ్యతిరేకమైన చట్టాలకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. దీనిలో భాగంగానే ఉపాధి హామీ చట్టానికి పని దినాలను తగ్గిస్తున్నారని, రైతు వ్యతిరేకమైన వ్యవసాయ చట్టాలను తీసుకొస్తున్నారని, కార్మిక హక్కులను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చారని ఈ విధానాలపై ప్రభుత్వాలను సంఘటితంగా రైతు కూలీ సంఘం నాయకత్వంలో పోరాడాలని పిలుపునిచ్చారు." ఇంకా ఈ సదస్సులో అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిళ్ళా హర శ్రీనివాసరావు మాట్లాడుతూ "రైతుల భూమి హక్కుల కోసం ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్న పరిష్కారం కావట్లేదని, రైతులు ఐక్యంగా ప్రశ్నిస్తేనే గ్రామాల్లో పేదలకు చెందాల్సిన డి పట్టా, బంజరు, పోరంబోకు భూములు అన్యాక్రాంతం కాకుండా ఆగుతాయని, కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసుల్లో మెజారిటీవి భూమి సమస్యలేనన్నారు." 'కార్మిక నగారా' పత్రిక ఎడిటర్ ఆదారి అప్పారావు మాట్లాడుతూ "సమాజంలో రోజురోజుకి ధనిక, పేద అసమానతలు తీవ్రమవుతున్నాయని, ప్రభుత్వాల విధానాలే వీటికి కారణమని మనం చేస్తున్న రైతు కూలీ, కార్మిక, ప్రజా పోరాటాలు అంతిమంగా సమాజ మార్పు కోసం తోడ్పడాలని, అప్పుడు మాత్రమే ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం దొరుకుతుందన్నారు." ఏఐఎఫ్ టియూ(న్యూ) జిల్లా నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు, నవ యువ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందారపు భాస్కరరావు తదితరులు మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు పైలి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కిల్లి దేముడు, గొర్లె రాజు, మరిసా సతీష్, కరణం తవిటమ్మ, వివిధ గ్రామాల పెద్దలు నమ్మి అప్పలరాజు, బలిన అమ్మినాయుడు, రొంగలి రమణ, కొమార రమణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రుణాలను సద్వినియోగం చెసుకోవాలి

**: ఎంపీడీవో**

**నక్కపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగపర్చుకొని జీవనోపాధి పొందాలని నక్కపల్లి ఎంపీడీవో చైతన్య అన్నారు. మంగళవారం మధ్యాహ్నం నక్కపల్లి వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాటాడుతూ మహిళలు సంపాదించడం ద్వారా నికర స్థూల ఆదాయం పెరుగుతుందని చెప్పారు. మహిళలు అర్థికంగా ఎధుగుటకు ఈ ఋణములు తీసుకుని సక్రమం గా వ్యాపార నిర్వాహించకోవాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ సత్య నారాయణ ఇన్సూరెన్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపిఎమ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే కొణతాల స్వీకరించారు. వినతి పత్రాలు అందించిన వారి సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.






## టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ అజయ్ జైన్ కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురాన్ని మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని టూరిజం సెక్రటరీ అజయ్ జైన్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. అమరావతిలో అజయ్ జైన్ కలిసి పలు విషయాలు చర్చించారు. తోటపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని విన్నవించారు. పార్వతీపురం మన్యంజిల్లాలో కొన్నిచోట్ల వాటర్ ఫాల్స్ ఉన్నాయని వాటిని అభివృద్ధిపరిస్తే పర్యాటకులకు కనువిందుగా ఉంటుందని అజయ్ జైన్ కు ఎమ్మెల్యే వివరించారు. పార్వతీపురం కేంద్రంలో టూరిజం హెూటల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి పర్యాటక అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## డిఐఈఓ ఆకస్మిక తనిఖీ..




**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి వై. నాగేశ్వరరావు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు మరియు బాలికల కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిన్నటి నుండి జరుగుచున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. జంబ్లింగ్ పద్ధతిలో జరుగుతున్న పరీక్షల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యాపకుల, సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు.కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. మధ్యాహ్న భోజనము జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి వారి ఇచ్చిన సమాధానం విని సంతృప్తి చెందారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలని వారికి తెలియజేశారు. కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ వి. హరిగోపాల్ సీనియర్ అధ్యాపకులు వెలమల అప్పారావు, గోవిందరావు, వెంకటరమణ, విజయ్ కుమార్ మరియు వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల బోటనీ అధ్యాపకులు తెర్లి మల్లికార్జున రావు ఉన్నారు.

## మండలస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం అధ్యక్షతన ఉప విద్యాశాఖాధికారి పఁరి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శన ప్రారంభించారు. మండల విద్యా శాఖాధికారి సోంబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల మేథస్సు పదును పెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులు వినియోగించుకోవాలని సందేశాన్ని అందించారు. కొత్త విషయాలు విద్యార్థులు కనిపెట్టాలని నాగభూషణం చెప్పగా నేటి ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు.ఈ కార్యక్రమంలో సంస్కృతం ఉపాధ్యాయులు బౌరోతు శంకరరావు సహకారాన్ని అందజేసారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్ర సమీక్ష



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయక్రిష్ణ నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పారదర్శకత, మరియు ఆయా పథకాల ప్రయోజనాలు అర్హులైన లక్షిత లబ్ధిదారులకు సక్రమంగా చేరుతున్న విధానం వంటి కీలక అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. పథకాల అమలులో వేగం, పారదర్శకత పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఐటిడిఎ పీవో పవర్ స్వప్నిల్, పాలకొండ డీఎస్పీ రాంబాబు,ఎంపిపి బొమ్మాలి భాను, తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి, వాకముడి అనిల్, వివిధ మండల స్థాయి అధికారులు, మరియు వివిధ హెూదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను మిల్లర్లు ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదు

– రైతులు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు – జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి వెల్లడి





**గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో రైతులను మిల్లర్లు ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని పార్వతీపురం మన్యం జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం మండలం కోటవానివలసలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముందుగా సందర్శించి ట్రక్ షీట్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తగిన నగదు వారికి వచ్చేలా ట్రక్ షీట్లో వివరాలను పొందుపరచాల న్నారు.రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ఉండాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖడ్గవలస వద్ద నున్న సంతోషపురం రైస్ మిల్లును సందర్శించిన జేసీ మిల్లర్లకు పలు మార్గదర్శ కాలు, సూచనలు జారీచేశారు. మిల్లర్లు రైతులకు ఇబ్బందులు పెట్టి తక్కువ ధరకు విక్రయించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. అల్లువాడ గ్రామంలోని పీపీసీ, రైతు సేవ కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ రైతులు ఆర్ఎస్ కె లకు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. రైతు సేవా కేంద్రాల ఇన్చార్జీలు నేరుగా మిల్లర్ యజమానులు లేదా కస్టోడియం అధికారులతో మాట్లాడాలన్నారు.గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. గోనె సంచులు కొరత ఉందని ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయి అధికారులే బాధ్యులన్నారు. ఈ పర్యటనలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కొండపల్లి శ్మశాన సమస్యను పరిష్కరించండి : ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట డిసెంబర్ 16మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం కుడ్డపల్లి పంచాయతి కొండపల్లి గ్రామంలో సుమారుగా 40 సంవత్సరాలుగా నివశిస్తున్నారు. అలాగే కొండపల్లి గ్రామానికి సంబంధించిన శ్మశానవాట్టికను అడ్డాకులగూడ సవర- భగన్న అనే వ్యక్తి జేసిబితో చదును చేస్తున్నాడు. ఎందుకు మా శ్మశానవాటికను చదును చేస్తున్నావని ఆడిగితే గ్రామస్తులపై తిరగబడి, నా ఇష్టం. నాస్థలం అని అంటూ మీరు ఎవరికైనా చెప్పుకోండి అని అన్నాడు. ఆ కొండపల్లి గ్రామస్తులు పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణని మంగళవారం ఆశ్రయించి గ్రామస్థుల యొక్క సమస్యను తెలిపారు. సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే జయక్రిష్ణ తహసీల్దార్, డిఎఫ్ఓలతో మాట్లాడి గ్రామస్తుల యొక్క శ్మశాన సమస్య అనేది వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## చెత్త సంపదపై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** చెత్త సంపద కేంద్రాల ద్వారా గ్రామాలలో సేకరణకు ప్రజలకు అవగాహన స్థానిక అధికారులు సిబ్బంది కల్పించాలని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు.మండలంలోని నిడగల్లు గ్రామంలో ఎస్ డబ్ల్యూ బి సి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చెత్త వాహనాల ద్వారా శతశాతం చెత్త సేకరణ చెయ్యాలని హరిత మిత్రులుకు ఆదేశించారు. ఇంటిలో ఉండే చెత్త బయటకు వేయకుండా ఒక బుట్టలో వేసి తడి చెత్త పొడి చెత్తను వేరువేరేగా వేసి ఉంచాలని వీటిని ఎస్డబ్ల్యూసి సిబ్బంది సేకరించి కేంద్రాల చేరవేయాలని వాటి ద్వారా ఆదాయాన్ని తయారు చేసుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టి సూర్యనారాయణ. పంచాయతీ కార్యదర్శి పి ధనలక్ష్మి తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

– మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు
– రీ సర్వేలో పరిష్కారం అవుతాయి : తహసీల్దార్ శ్రీకన్య




**సీతంపేట డిసెంబర్ 16మేజర్ న్యూస్ :** రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వినతులు ఇచ్చిన ఫలితం లేదని సర్పంచులు తిరుపతి రావు, ఎంకు నాయుడు, సాయికుమార్ తహసీల్దార్ శ్రీకన్య దృష్టికి తెచ్చారు. రాష్ట్ర స్థాయిలో ఉందని రీసర్వేలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ శ్రీకన్య బదులిచ్చారు. ఎంపీపీ ఆదినారాయణ అధ్యక్ష తన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఉపాధి హామీ పథకంలో బిల్లులు చెల్లింపులు లేవని, ఎక్కడెక్కడ పనులు మంజూరు చేస్తున్నారో ప్రజా ప్రతినిధులకు తెలియకుండా చేస్తున్నారని సర్పంచులు ఏపి ఓ సాగర్ ను ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదని, కొండమీద గ్రామాలకు గుడ్లు పంపిణీ సజావుగా జరగడం లేదని ఎంపీటీసీ సరస్వతితో పాటు సభ్యులు సిడిపిఓ సిమ్మలమ్మ దృష్టికి తెచ్చారు. పరిశీలిస్తానని ఆమె బదులిచ్చారు.

## మృతి చెందిన కమ్మవలస ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పారావు కుటుంబానికి 5 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** కమ్మవలస ఫీల్డ్ అసిస్టెంట్ అకాల మరణం, ప్రభుత్వం తరపున రూ5 లక్షల కాంపెన్సేషన్ చెక్కును ఎమ్మెల్యే బేబీనాయన అందజేశారు. ఈ మేరకు బొబ్బిలి మండలం, కమ్మవలస గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీ కోటిపల్లి అప్పారావు ఇటీవల గుండెపోటు కారణంగా మరణించడం జరిగింది.. ప్రభుత్వం తరపున కాంపెన్సేషన్ సొమ్ము 5 లక్షల రూపాయలను వారి భార్య పేరున బ్యాంక్ అకౌంట్లో జమ చేసిన ఉత్తర్వులను శాసనసభ్యులు లిఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) వారి కుటుంబసభ్యులకు బొబ్బిలి కోటలో మంగళవారం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీడీవో పి రవికుమార్, ఏపీవో రాజు, టీడీపీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రేపు మల్లంపేటలో ఉచిత వైద్య శిబిరం



**బాడంగి, డిసెంబర్ 16, (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం మల్లంపేట గ్రామ పంచాయతీలో ఈ నెల 18వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ వంగపండు పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, గ్రామానికి చెందిన బాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ సిబ్బంది సహ కారంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. సాధారణంగా ఇలాంటి వైద్య పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవని, అయితే సేవా దృక్పథంతో అపోలో హాస్పిటల్స్ సిబ్బంది ముందుకు రావడంతో బాపు ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు అలాగే పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనాలని ఆమె కోరారు.

## రైతులు నుంచి అదనంగా 5 కేజీలు ధాన్యాన్ని వసూలు ఆపండి

**– తాసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందించిన రైతు సంఘం**



**తెర్లాం, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** తెర్లాంలో రైస్ మిల్లు యజమానులు రైతుల నుంచి అదనంగా 5 కేజీలు ధాన్యాన్ని వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం లో రైతు సంఘం నిరసన వ్యక్తం చేస్తూ మిల్లు యజమానులు క్వింటా ధాన్యానికి బదులు 105 కేజీలు ధాన్యం కొనుగోలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆయన మండల డిప్యూటీ తాసిల్దార్ గోంగాడ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందించారు.

సతివాడ గ్రామంలో పింకీ రామారావు అనే రైతు నుంచి 115 క్వింటాలకు నెమలం దగ్గర ఉన్న రైస్ మిల్లుకు తీసుకు వెళితే 110 క్వింటాలకే లెక్క కట్టినట్టు ఆయన తెలిపారు. ఐదు క్వింటాలకు సుమారు 12 వేల రూపాయలు నష్టపోయినట్టు ఆయన తమ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండలంలో రైతుల నుంచి 5 కేజీల నుంచి 6 కేజీల వరకు తీసుకుంటున్నారని రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకుగురై పండిన పంటను ఇలా అదనంగా తీసుకోవడం పైన ఆయన తీవ్రంగా విమర్శించారు. ధాన్యం ముక్కలవుతున్నాయని అదనంగా తీసుకోవడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి శంకర్రావు రైతులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సచివాలయం సిబ్బందికి శిక్షణ



**బొబ్బిలి, నవంబర్ 16 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల అన్ని కుటుంబాలలో గల సభ్యులందరికీ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయం సిబ్బంది ద్వారా నిర్వహించుటలో భాగంగా డిసెంబర్ 16 తేదీన మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో టిడిపి ఆర్ ఓ ఎం. జగన్మోహనరావు మాట్లాడుతూ ఈ సర్వే ప్రభుత్వ పథకాలు సరైన అర్హులకు అందించుటకు, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేయుటకు మరియు భవిష్యత్తులో సంక్షేమ పథకాలు సేవలు అందించుటకు ఉపయోగపడుతుం దని చెప్పారు. అలాగే ఈ సర్వేలో అందరి కుటుంబ సభ్యుల యొక్క ఆధార్, మొబైల్, విద్య, ఉపాధి, ఆదాయం, ఆస్తులు, గృహ వివరాలు, సామాజికం కుటుంబ మ్యాపింగ్ సమాచారం అడిగి తీసుకుని సర్వేలో నమోదు చేయబడతాయని ,దీన్ని డిసెంబర్ 15 నుండి జనవరి 12 తేదీ లోగా పూర్తిచేయాలని చెప్పారు. ఇందులో సచివాలయం సెక్రెటరీలందరూ సర్వే లోపాల్గొని చేయాలని, ఎవరికీ మినహాయింపు లేదని చెప్పారు. మాస్టర్ ట్రైనర్ అయిన రెడ్డి అశోక్ ఈ సర్వేకి సంబంధించిన యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసి కుటుంబ సభ్యుల యొక్క బేసిక్ పే ప్రొఫైల్, సోషల్ ప్రొఫైల్, ఎడ్యుకేషన్&స్కిల్లింగ్ మరియు ఎంప్లాయిమెంట్&లైవ్లీహుడ్ అను అంశాలపై సమగ్ర సమాచారం సేకరించి నమోదు చేయాలని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం పర్యవేక్షణ సిబ్బంది డి.త్రినాథరావు, జగదీష్ భాగ్యలక్ష్మితో పాటు అందరూ అడ్మిన్ సెక్రెటరీలు మరియు వెల్ఫేర్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పతకాలు



**నెల్లిమర్ల, డిసెంబరు 16, మేజర్ న్యూస్ :** మేరా యువ భారత్ ఆధ్వర్యంలో విజయనగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. వాలీబాల్, సెటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్ విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. వాలీ బాల్‌లో కె.బికును, బి.నాని, బి.అంతిపాస్ బంగారు, రజిత, కాంస్య పతకాలు సాధించారు.

సెటిల్ బ్యాడ్మింటన్ ఆర్ నితిన్ బంగారు పతకం, ఎ.శ్రీను రజిత పతకం కైవసం చేసుకున్నారు. రన్నింగ్ బాలికల విభాగంలో పి సంధ్యారాణి బంగారు పతకం సాధించారు. రన్నింగ్ బాలుర విభాగంలో పి.ప్రేమ్ కుమార్ బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాల సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కందుల రేఖ, అధ్యాపకులు అభినందించారు.

# అందమైన జ్ఞాపకం.. “శ్రీన”న్నకు అంకితం

**– ప్రధాన కూడళ్లలో బల్లలు ఏర్పాటు – గిరి సామాజిక సేవను అభినందించిన పివిఆర్**






**భోగాపురం, డిసెంబర్ 17: మేజర్ న్యూస్ :** ఆస్తులు అంతస్తులు ఉన్నా.. పేదవారికి కడుపునిండా భోజనం పెట్టడంలో ఎంతో ఆనందం ఉంది. తన అన్నయ్య జ్ఞాపకార్థం ప్రధాన కూడళ్లలో బెంచి బల్లలు ఏర్పాటు చేయడం, పేదవారికి, రోగులకు, దివ్యాంగులకు నాణ్యమైన భోజనం పెట్టడం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర తెల్లగ ఉద్యమ నేత పల్లంట్ల వెంకటరావు పాల్గొని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ద్వారా భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. సుమారు 300 మంది పేదలకు భోజనాలు పెట్టడమే కాకుండా సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్న గిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగవరం వైస్ ప్రెసిడెంట్ భావని గురునాధరావు, కత్తిరెడ్డి ప్రసాద్, ప్రకాష్, మారుతి వికలాంగుల సంఘం అధ్యక్షులు రామిశెట్టి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నిస్సహాయులకు అండగా కారుణ్య సంస్థ

**– వృద్ధ దంపతులకు కారుణ్య ఆర్థిక చేయూత**




**బొబ్బిలి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ :** నిస్సహాయుల యెడల ప్రేమ కలిగి ఉండటమే సేవ పరమార్థం అని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జెసి రాజు అన్నారు. మంగళవారం స్థానిక కారుణ్య కార్యాలయంలో బొబ్బిలి పట్టణం దావాల వీధికి చెందిన సత్యన్నారాయణ వృద్ధ దంపతులు కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో వారు కారుణ్య ఫౌండేషన్ జెసి రాజును సంప్రదించివారు పడుతున్న బాధను చెప్పుకున్నారు. మతక్షణమే స్పందించిన జె సి రాజు 5వేల నగదు తో పాటు దంపతుల ఇరువురుకు నూతన దుస్తులు అందించి తన ఉదారతను చాటుకున్నారు. అలాగే ఆదేవీధికి చెందిన ఈశ్వరమ్మ గత 6 నెలలుగా పక్షవాతం తో బాధపడుతూ లేవలేని స్థితిలో ఉంది. తన భర్త అభ్యర్ధన మేరకు 5 వేల రూపాయల విలువు చేసే డయాపర్స్‌ను ఉచితంగా కారుణ్య సంస్థ అందజేస్తుందని జెసి రాజు తెలిపారు.

## సేవా గుణం అలవరచు కుందాం

**ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

**వసతి గృహ బాలికలకు బహుమతులు, తువ్వాళ్ళు పంపిణీ**



**బొబ్బిలి, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** సేవాగుణం ఉన్నతమైనదని ప్రతివారు అలవరచు కోవాలని కారుణ్య ,రోటరీ సంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎన్‌జిఓ హోమ్ ప్రక్కనున్న కళాశాల బాలికల వసతి గృహంలో బొబ్బిలి ఉపఖజానాధికారి పి.వి.పద్మనాభం ఆద్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల కాలేజీ హాస్టల్ ఉన్న 75 మంది విద్యార్థినులకు పి.వి పద్మనాభం, ఉప ఖజా నాధికారి, శాంతి స్వరూప్, వ్యవసాయ శాఖ వారి సౌజన్యంతో తువ్వాళ్ళు కాస్మోటిక్స్,బహుమతులను పంపిణీ చేశారు. ప్రత్యేక అధితిగా హాజరైన జె సిరాజు క్రిస్మస్ సందేశాన్ని, ప్రేమ తత్వాన్ని, సేవా గుణాన్ని గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి అనురాధ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : బొబ్బిలి డి.ఎస్.పి భవ్య రెడ్డి





**బాడంగి, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎలాంటి సందేహాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని బొబ్బిలి డి ఎస్ పి జి భవ్య రెడ్డి సూచించారు. ఆమె మంగళవారం బాడంగి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులను స్టేషన్ పరిసరాలను పరిశీలించారు మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించి గ్రామంలో నిర్వహించవలసిన విధులు పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు భీమవరం గ్రామంలో గ్రామ ప్రజలు పెద్దలతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రవాణా-వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని, బెల్ట్ షాపులు, నాటు సారా తయారీ వంటి అక్రమ కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, పేకాట, ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మహిళల భద్రత, మహిళ చట్టాలపై అవగాహన కల్పిస్తూ డయల్ 100, మహిళా యాప్ తదితర అత్యవసర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రహదారి భద్రత చర్యలపై ప్రత్యేకంగా చర్చిస్తూ హెల్మెట్-సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు సహకరించాలని, ఎలాంటి వివాదాలు, ప్రలోభాలకూ లోను కాకుండా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే విధంగా క్రమశిక్షణతో వ్యవహరించాలని డి.ఎస్.పి సూచించారు. ఈకార్యక్రమంలో ఆమెతోపాటు బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణ రావు బాడంగి ఎస్ఐ జె.తారకేశ్వరరావు, పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి కిమిడి

## – ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కృతజ్ఞతలు తెలియజేసిన కిమిడి



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 16: మేజర్ న్యూస్ :** టీడీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా కిమిడి నాగార్జున మరోసారి నియమితులయ్యారు. కొంతకాలంగా జిల్లా తెలుగుదేశం పార్టీలో అధ్యక్షుని మార్పు ఖాయమని.. ఇప్పటి వరకూ ఆ పదవిలో ఉన్న నాగార్జున విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ గానూ వ్యవహరిస్తుండటంతో ఈసారి మరొకరికి అవకాశం కల్పిస్తారని జోరుగా చర్చ నడిచింది. అందులో భాగంగానే పలువురి పేర్లు బయటికి వచ్చాయి. అయితే అధిష్టానం నాగార్జునపైనే మరోసారి నమ్మకం ఉంచింది. వరుసగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. నిగర్వి, నిరాడంబరత, అంకితభావం, కష్టపడేతత్వం, అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం.. పెద్దలను, సీనియర్ నాయకులను గౌరవిస్తూ, పార్టీని ఏకతాటిపై నడిపే సమర్థత ఉన్న యువ నాయకుడు నాగార్జునకే ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ లు బాధ్యతలు అప్పగించారు. దీంతో కూటమి పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. తనకు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ కు నాగార్జున కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించాలని ఉద్యమించిన పిఎసిఎస్ ఉద్యోగులు




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 16 (మేజర్ న్యూస్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చేశారు. అనంతరం జిల్లా సహకార అధికారి పి.రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి కామేశ్వరరావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం గత 30, 40 సంవత్సరాలుగా పిఎసిఎస్ లలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగులందరికీ వెంటనే జీవో నెంబర్ 36 అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మధ్యంతర భృతి వెంటనే ఇవ్వాలన్నారు. రైతులకు ఇచ్చే రుణాలను ఉద్యోగుల ద్వారానే ఇవ్వాలన్నారు. విజయనగరం డిసిసిబి పరిధిలోగల 95 పీఏసీఎస్ లలో ఉన్న 300 మంది ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని, ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగికి 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ కల్పించాలన్నారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ వేధింపు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్ సత్యారావు, జనరల్ సెక్రెటరీ బి రాము నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి నారాయణరావు, ట్రెజరర్ ఏవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ గిరిబాబు, ఆర్ వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం లక్ష్యాలు పూర్తి చేయాలి

## – ఏపీడీ రమామణి



**రామభద్రపురం, డిసెంబరు 16 (మేజర్.న్యూస్) :** ఉపాధిహామీ పథకం లక్ష్యాలు పూర్తి చేయడంలో సిబ్బంది కృషి చేయాలని ఆ పథకం ఏపీడీ రమామణి ఆదేశించారు. మండల ఉపాధిహామీ పథకం కార్యాలయంలో మంగళవారం ఆమె సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది వేతనదారుల సంఖ్య పెంచాలని సూచించారు. అలాగే ఫారంఫాండ్స్, కంపోస్టు ఫిట్స్, కేటిల్ షెడ్స్ నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్స రానికి అంచనాలు రూపొందించాలని, ఇప్పటి వరకు జరిగిన పన ఎలపై సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది హార్టికల్చర్ కింద ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి పన ఎలపై ఆరా తీశారు. ప్రతీరోజూ ఎంతమంది వేతనదారులు ఉపాధి పనులకు వస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా వందరోజులకు ఎన్ని కుటుంబాలను పని కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో త్రినాధరావు, ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



**రామభద్రపురం, డిసెంబరు 16 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎం పికయ్యారు. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసంలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో విజయనగరం జిల్లా బాలికల జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో రేజేటి శ్రావణి, బాలుర జట్టులో ద్వితీయ స్థానంలో ఎం.రంజిత్ కుమార్లు పాల్గొని ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ స్థాయిలో పాల్గొనే 16 మంది సభ్యుల జట్టులో వీరు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బొత్స రత్నకిశోర్ తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలు వచ్చే నెలలో ఛత్తీస్ఘ్ జరగనున్నాయని తెలిపారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

# సీతారాంపురంలో ధనుర్మాస మేలుకొలుపు ప్రారంభం

## – గులిపల్లి చినతిరుపతిరావు ఆధ్వర్యంలో కార్యక్రమం

## – బడే త్రినాధరావు, బడే సుధారాణి



**గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొంకడవరం పంచాయతీ పరిధిలోని సీతారాంపు రం గ్రామంలో శ్రీసీతారామ భజన సేవా మండలి మరియు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ధనుర్మాస మేలుకొలుపు కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా గులిపల్లి చినతిరుపతిరావు ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామంలోని శ్రీసీతారామ భజన సేవా మండలి సభ్యులు బడే త్రినాధ రావు,బడే సుధారాణి తదితరులు గ్రామంలోని ఆయా వీధులలో భజన కీర్తనలు ఆలపిస్తూ మేలుకొలుపు కార్యక్రమమును నిర్వహించారు. శ్రీసీతా రామ భజన సేవా మండలి సభ్యులు గులిపల్లి చినతిరుపతి రావు మాట్లాడుతూ ధనుర్మాసం సందర్భంగా గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమమును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీసీతా రామ భజన సేవా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం

**– శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు వెల్లడి**

**– హెచ్‌సి ఉద్దవోలు గురుమూర్తి, ఉమెన్ పీసీ నిర్మల**



**గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందని ఈమేరకు ప్రతి ఒక్క విద్యార్థిని శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీను వాసరావు అన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరిటెం డెంట్ ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థు లకు శక్తి యాప్ పై అవగాహన కల్పిం చారు.ఈసందర్భంగా ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా విని యోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంద న్నారు.మహిళల రక్షణ చట్టం,గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్, బాల్యవివా హాలు,ఆన్ లైన్ మోసాలు,తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింద న్నారు. సైబర్ నేరాలు జరిగితే తక్షణమే 1930 నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఉద్దవోలు గురుమూర్తి, ఉమెన్ పీసీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేసే ప్రతీ రైతు ఎంటర్ ప్రన్యూర్‌గా ఎదగాలి

**– రైతు సాధికార సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ టి.బాబురావునాయుడు**

**– జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు**





**పార్వతీపురం/గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం చేసే ప్రతి రైతు ఎంటర్ ప్రన్యూర్‌గా ఎదగాలని రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ టి.బాబురావునాయుడు వెల్లడిం చారు. పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామంలో కురుపాం మరియు గుమ్మలక్ష్మీపురం మండలాల్లో పని చేసే ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు 2వరోజు శిక్షణా కార్యక్ర మములో బాగంగా మంగళవారం క్షేత్ర స్థాయిలో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు మాట్లాడు తూ నేచురల్ ఫార్మింగ్ లో పండించే ఉత్పత్తులు నేరుగా అమ్ముకోవ టానికి రైతుకు ఎటువంటి ఖర్చులు ఉండవని, అలాగే కార్యకర్తలు రైతుకు వున్న మొత్తం భూమి వివరాలు అయిన పల్లం ,మెట్టు, కొండపోడు ఖాతా నంబరు మరియు సర్వే నంబర్లు వారిగా విస్తీర్ణం వివరాలు సేకరించా లన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతులందరూ ఈఅవకాశాన్ని సద్విని యోగం చేసు కోవాలని సూచించా రు.రైతు సాధికార సంస్థ సిలబస్ సీనియర్ కన్సల్టెం ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రైతులు ఎరువులు వాడకం తక్కు వగా ఉంటుందని ఈమేరకు పూర్తి స్థాయిలో ప్రకృతి గ్రామాలు(బయో గ్రామాలు )తయారు కావాలని, సిబ్బంది అందరూ సైనికుల వలె కష్ట పడాలని, శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలు తప్పకుండా రైతు యొక్క క్షేత్రాలలో పాటించి అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డిపిఎం)యం.శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో వర్షాధార భూములలో వరి కోసే ముందు తేమ తక్కువగా ఉన్న పొలాలలో విత్తన గుళికలు చేసి వేసుకుంటే మంచుకు లేదా అనుకోకుండా పడే వర్షాలకు విత్త నాలు మొలిచి భూమి పచ్చగా ఉంటుందని అలాగే భూమికి వాలిన మరియు ఎండిన జీడి కొమ్మలు కట్ చేయాలని, మొక్క చుట్టూ కంద కాలు తీసుకుని ద్రవ జీవామృతం వేసుకుంటే పంట దిగుబడి ఆశాజన కంగా వస్తోందన్నారు. పండ్ల తోటల్లో అంతర పంట లుగా పసుపు, అల్లం, పైనాపిల్, మొదలగు పంటలు వేసు కోవడం వల్ల రైతులు అదనపు ఆదా యం పొందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు సిబ్బంది, మాస్టర్ ట్రైనర్‌లు గొల్లు అన్నపూర్ణ, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేస్తూ సత్ఫలితాలను సాధించవచ్చు

**– జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ**



**సీతానగరం డిసెంబర్ 16 మేజర్ న్యూస్ :** మండలంలోని చినభోగిల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ మండల వ్యవసాయ అధికారి ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ వరి కోసిన తర్వాత పొలంలో వరి కొయ్య కాళ్ళు ఉండగానే దుక్కి దున్నకుండా చదును చేసుకుని మొక్కజొన్న విత్తనాలను నేరుగా విత్తుకునే పద్ధతిని జీరో టిల్లెజ్ అంటారు అని, ఈ పద్ధతి ద్వారా వరి చేనులో మొక్క జొన్న సాగు చేస్తూ అధిక దిగుబడి సాధిస్తున్నారు సాగుదారులు అని, మొక్కజొన్న ఆహార పంటగానే కాకుండా, దాణా రూపంలోనూ, పశువులకు మేతగాను, వివిధ పరిశ్రమల్లో ముడి సరకుగాను ఉపయోగపడుతుండటంతో రైతులు అధిక విస్తీర్ణంలో పండిస్తూ లాభాలు గడిస్తున్నారు అని, వ్యవసాయాధికారులు రబీలో వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలి అని తెలిపారు. అందులో భాగంగా జీరోటిల్లేజ్ పద్ధతిపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఖరీఫ్ వరి తర్వాత దున్నకుండానే చదును చేసుకొని విత్తనాన్ని వితుతున్నారు. సాగు ఖర్చులు తగ్గించుకొని సమయాన్ని ఆదా చేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. అంతేకాదు తక్కువ విత్తనంతో అధిక దిగుబడి అందుతుందని తెలిపారు. రబీలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉండటంతో వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగును ప్రోత్సహిస్తున్నారు వ్యవసాయాధికారులు అందులో భాగంగా జీరో టిల్లేజ్ పద్ధతిపై క్షేత్ర స్థాయిలో గ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ పద్ధతిలో మొక్కజొన్న సాగు చేయడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు. కత్తెర పురుగు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. కత్తెర పురుగు ఆకుపచ్చ నుండి గులాబీ రంగు వరకు, గోధుమ లేదా నలుపు రంగు కళ్ళ మధ్య తలక్రిందులుగా ఆకారంలో ప్రతి శరీర విభాగంలో ట్రాపెజాయిడ్ మాదిరి మచ్చలు కలిగి ఉంటుంది. పురుగు ప్రారంభ దశలో మొక్క యొక్క కొనను దెబ్బతీస్తుంది. తర్వాత ఆకులని తిని దిగుబడి ప్రభావితం చేస్తాయి అని తెలిపారు. దీని నివారణకు రైతులు ఒక లీటరు నీటికి 5 మీ లి వేపనూనె పిచికారి చేయడం వలన పురుగు ఉద్ధృతి తగ్గించి దిగుబడి సాధ్యం అని రైతులు తెలియచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు దర్పణం.. విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

**– మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన ఎంపీడీవో పైడితల్లి – సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం**





**గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగివున్న సృజ నాత్మకతను వెలికి తీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయిలో నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనను మంగళ వారం ఎంపీడీవో పైడితల్లి ప్రారంభించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శన నమూ నాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తేజేశ్వరి,సి ఆర్‌పిలు బోను రామకృష్ణ తదితరులు తిలకించారు.అనంతరం జరిగిన సమావేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా విద్య వైజ్ఞానిక ప్రదర్శనలను విరివిగా నిర్వహిం చాలని కోరారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు తేజేశ్వరి మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు గొట్టిపిల్లి శ్రీనివాసరావు, సిఆర్‌పి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్షణిక ఆవేశంలో ప్రాణాలు తీసుకున్న యువకుడు



**సీతంపేట డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** క్షణిక ఆవేశంలో ప్రాణాలు తీసుకున్న సంఘటన మంగళవారం చాకలిగూడ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. సీతంపేట మండలం చాకలి గూడ గ్రామానికి చెందిన సవర ప్రేమకుమార్ (23) అన్నయ్య శాంతికుమార్,శాంతికుమార్ భార్య వీళ్ళ రెండేళ్ల కుమారుడు, తాతయ్య గోపాల్, నాన్నమ్మ చుక్కమ్మ అందరూ కలసి ఒకే ఇంటిలో ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మృతుడు తల్లిదండ్రులు రాజేష్, వెంకటమ్మ చాలారోజులు క్రితమే చనిపోయారు. అయితే మంగళవారం ఉదయం తాత గోపాల్ కొండపోడు పనికోసం గోనేసంచి, కత్తి, వాటర్ బాటిల్ పట్టుకొని సిద్దమయ్యాడు. అప్పుడికే పడుకున్న మృతుడు ప్రేమ్ కుమార్‌ను కొండ పోడుకి వెళదాం తాత పిలిచాడు, రానున్నాడు. ఒదిన వంట చేస్తుంది. అన్నయ్య బ్రెష్ చేస్తున్నాడు. అన్నయ్య పనికి వస్తాడు, నువ్వు వదిన కలిసి జ్వరంతో నున్న అన్నకొడుకు నీ తీసుకొని పాలకొండ ఆసుపత్రికి వెళ్ళు అన్ని తాత చెప్పగా వెళ్ళమన్నాడు. కేరేజి కోసం తాత గోపాల్ వంట గదికి వెళ్లగా పనికోసం ఉన్న కత్తినీ తీసుకొని పీకకోసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు, ప్రక్కంటి వారు ఆటో పై పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రేమకుమార్ మృతిచెందినట్టు వైద్యులు తెలిపారని ఎస్ఐ అమ్మన్న రావు తలిపారు. అన్నయ్య శాంతికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు



**పార్వతీపురం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :** ఘనంగా జాతీయ వినియోగ దారుల సదస్సును నిర్వహించారు. డిసెంబర్ 24 ఉత్సవాలు జరుపు సంద ర్భంగా పెద బొండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వారోత్సవాలలో భాగంగా వినియోగదారులకు అవగా హన సదస్సులు స్కూల్ పిల్లలకు పెద్దలకు చట్టంపై అవగాహన కల్పించి వారి నుంచి అనేక ప్రశ్నలు కాబట్టి మరియు స్కూల్ పిల్లలు 60 మందికి చట్టంపై ప్రశ్నలు పత్రం చేసి జవాబులు రాబట్టి వారికి మార్కులు నిర్ణయించి ప్రథమ ద్వితీయ బహుమతులు డిసెంబర్ 24వ తారీఖు నా జూనియర్ కళాశాల వద్ద జరుగు జాతీయ వినియోగదారుల దినోత్సవం ముగింపు సందర్భంగా పిల్లలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆ సంఘం జనరల్ సెక్రెటరీ వినియోగదారుల అవగా హన సదస్సులు స్కూల్ పిల్లలు అవగాహన కల్పిస్తూ చట్టంపై విద్యార్థుల నుంచి అనేక ప్రశ్నలు లకు జవాబులు రాబట్టి అదే చట్టంపై మరల చిన్న పరీక్ష నిర్వహించి డిసెంబర్ 24న జరుగు జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కాలేజీ వద్ద ముగింపు ఉత్సవం జరుపబడు తుందని ఆ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుంది రామకృష్ణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కమిటీ రాజు మ రీ చెర్ల లక్ష్మన్న మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# కళింగసీమపై రైల్వేశాఖ చిన్నచూపు



**ఆమదాలవలస, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** రైల్వే శాఖ సంక్రాంతి పండుగ సందర్భంగా 10 స్పెషల్ ట్రైన్లను ప్రకటించింది. ఈ ట్రైన్లు ప్రధానంగా రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు వంటి మార్గాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే ఉత్తరాంధ్రతో మిళితమై ఉన్న కళింగ సీమ ప్రాంతానికి అంటే ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, గంజాం జిల్లాలకు – ఒక్క ట్రైన్ కూడా కేటాయించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. దీనిపై సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం (ఐఎచ్ఆర్) విజయనగరం జిల్లా అధ్యక్షులు పేడాడ జనార్ధనరావు, ఉపాధ్యక్షులు సనపల రమణారావు, కార్యదర్శి గొండు రమణమూర్తి మాట్లాడుతూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ఎక్కువ మంది వలసలు పోయి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో పని చేస్తున్నారు. సంక్రాంతి సమయంలో తమ సొంత ఊర్లకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ స్పెషల్ ట్రైన్ల ప్రకటనలో ఈ ప్రాంతానికి స్థానం లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అని చెప్పుకునే విశాఖకు కూడా ఒక్క ట్రైన్ లేదు కళింగసీమపై చిన్నచూపు తగదని వీరు విమర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ముఖ్యంగా ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, గంజాం ప్రజల అవసరాలను రైల్వే అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై రైల్వేశాఖపై ఒత్తిడి తేవాలని వీరు డిమాండ్ చేశారు. ప్రత్యేక రైళ్ల విషయంలో రైల్వేశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఇప్పటికే సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోందన్న విషయాన్ని వీరు గుర్తు చేశారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించినప్పటికీ ఇంతవరకు గెజిట్ నోటిఫికేషన్ వెలువడలేదని, ముఖ్యమైన మార్గాలను ఇతర ప్రాంతాలకు కలపడం వలన ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని వీరు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంపైన ముఖ్యంగా రైల్వేబోర్డుపైన ఒత్తిడి తేవాలని పేడాడ జనార్దనరావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా కళింగసీమకు కేంద్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ విషయంలో దృష్టి సారించాలని వీరు సూచించారు.

# బ్రిడ్జి స్కూల్లో ఆధార్ డ్రైవ్ సెంటర్లు పరిశీలించిన బి. కృష్ణారావు

## – ప్రజలకు వేగంగా, సులభంగా సేవలు అందించాలనే లక్ష్యం

**పాతపట్నం, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల కేంద్రంలోని బ్రిడ్జి స్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ డ్రైవ్ సెంటర్లు గ్రామ వార్డు సచివాలయాల అధికారి బి. కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా ఆధార్ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు కేంద్రానికి వచ్చినప్పుడు ఆలస్యం కాకుండా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవసరమైన పరికరాలు, సాంకేతిక సదుపాయాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఆధార్ డ్రైవ్ ద్వారా పెండింగ్లో ఉన్న ఆధార్ సవరణలు, కొత్త నమోదు సమస్యలు పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలు గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సచివాలయ సిబ్బంది, ఆధార్ ఆపరేటర్లు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని బి. కృష్ణారావు స్పష్టం చేశారు.

# ఈనాడు క్విజ్ పోటీలలో విక్టరీ విద్యార్థుల అసాధారణ ప్రతిభ




**పాతపట్నం, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** హైస్కూల్ స్థాయి విద్యార్థుల్లో ఉన్న నిగూఢ ప్రతిభను వెలికి తీసేందుకు ఈనాడు దిన పత్రిక నిర్వహిస్తున్న విద్యాదాయక పోటీల్లో భాగంగా నేడు విక్టరీ పాఠశాలలో క్విజ్ పోటీలను నిర్వహించారు. వ్యక్తిగతంగా జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు నువ్వా,నేనా అన్నట్టు పోటీ పడ్డారు. విజ్ఞానదాయకంగా జరిగిన ఈ పోటీల్లో శుభశ్రీ పరిచ్ఛ మొదటి స్థానం కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానం బి.భరత్, తృతీయ స్థానాన్ని వై. భావన సాధించుకున్నారు. ఈనాడు వంటి పత్రిక,ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఏ వో శ్రీనివాస్ అన్నారు, ఆయన ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డైరెక్టర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

## – ఉప ఖజానా అధికారి చింతాడ రామారావు



**శ్రీకాకుళం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ 2026 జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోగా తప్పనిసరిగా తమ జీవన ప్రమాణ పత్రములు (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించాలని ఉప ఖజానా అధికారి చింతాడ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళంలోని హెడ్ క్వార్టర్స్ ఉప ఖజానా కార్యాలయం పరిధిలో 6,790 మంది పింఛనుదారులు ఉన్నారని, వీరందరూ నెట్ సెంటర్లలో గాని లేదా దగ్గరలోని ఖజానా కార్యాలయాల్లో గాని జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా తమ పత్రాలను సమర్పించాలని ఆయన సూచించారు. అనారోగ్యం లేదా వృద్ధాప్యం కారణంగా బయోమెట్రిక్ నమోదు చేయలేని వారు సంబంధిత ఉప ఖజానా కార్యాలయాన్ని సంప్రదించాలి. అంతేకాక, జీ.ఓ. 315 ప్రకారం పింఛను పొందుతున్న అవివాహిత మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న ఫ్యామిలీ పెన్షన్దారులు, ఉద్యోగం చేస్తూ ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న వారు సంబంధిత పత్రాలతో నేరుగా శ్రీకాకుళం ఉప ఖజానా కార్యాలయాన్ని సంప్రదించి జీవన ప్రమాణ పత్రాలను సమర్పించాలని ఆయన తెలియజేశారు.

# పురుషోత్తపురం రోడ్డులో జంగిల్ క్లియరెన్స్



**సరుబుజ్జిలి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం రొట్టవలస నుంచి చెవ్వాకులపేట గ్రామం వరకు ఉన్న పురుషోత్తపురం ఆర్ అండ్ బి రహదారిలో మంగళవారం ఆర్ అండ్ బి శాఖ అధికారులు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. రహదారికి ఇరువైపులా ముళ్ళపొదలు, పిచ్చి చెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు పలు ప్రమాదాలకు గురి అయ్యేవారు. దీనిపై ప్రయాణికులు పలు ఫిర్యాదులు చేయడంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్గా శాసనపురి మధుబాబు

## – విజయవాడ బీసీ భవన్లో వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

**పాతపట్నం, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** కళింగ వైశ్యుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. విజయవాడలోని బీసీ భవన్లో మంగళవారం నాడు నిర్వహించిన కళింగ వైశ్య సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర రాజకీయ, సామాజిక రంగ



ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం కళింగ వైశ్య సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రధాన అతిథిగా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళింగ వైశ్య సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్గా బొయిన గోవింద రాజులు ప్రమాణ స్వీకారం చేయగా, పాతపట్నం నియోజకవర్గానికి చెందిన శాసనపురి మధుబాబు డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీకి కళింగ వైశ్యులు పునాదిలాంటి వారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. కళింగ వైశ్యులను ఓబీసీ వర్గీకరణలో చేర్చే దిశగా ప్రభుత్వం సీరియస్ గా ముందడుగు వేస్తోంది," అని స్పష్టం చేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, కళింగ వైశ్యులు బీసీ వర్గాల్లో ఒక విశిష్ట సామాజిక వర్గమని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ కూడా పాల్గొని మాట్లాడుతూ, "ఆర్య వైశ్యులు, కళింగ వైశ్యులు అన్నదమ్ముల్లాంటి వారు. రెండు వర్గాలు సమన్వయంతో పనిచేస్తే సమాజాభివృద్ధి మరింత వేగంగా సాగుతుంది," అని అన్నారు. కళింగ వైశ్యుల ఓబీసీ వర్గీకరణ సాధనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రమాణ స్వీకార అనంతరం డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన శాసనపురి మధుబాబు భావోద్వేగంగా స్పందించారు. "నన్ను ఈ బాధ్యతకు ప్రతిపాదించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, యువనేత నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను," అని తెలిపారు. కళింగ వైశ్యుల సంక్షేమం, యువత అభివృద్ధి, విద్యా– ఉపాధి అవకాశాల పెంపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మధుబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కళింగ వైశ్య సంఘ సభ్యులు హాజరయ్యారు. నూతన డైరెక్టర్గా శాసనపురి మధుబాబు నియామకంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకం కళింగ వైశ్య సమాజానికి నూతన దిశానిర్దేశం చేస్తుందన్న ఆశాభావం కార్యక్రమం మొత్తం కనిపించింది.

## ఏ.కొత్తపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**దేవరాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామంలో 14 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉమ్మడి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లే అనురాధ, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, జడ్పిటిసి కర్రి సత్యం మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామాన్ని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై అన్ని విధాల అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జిల్లా పరిషత్ సాధారణ నిధులు 10 లక్షల రూపాయలు,మండల పరిషత్ నిధులు నాలుగు లక్షల రూపాయలతో స్థానిక ఎంపీపీ పాఠశాల నుంచి జగనన్న హౌసింగ్ కాలనీ వరకు సిమెంట్ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణం పనులుకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పండూరి సర్వునాయుడు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, పంచాయతీ కార్యదర్శి బి. ఉదయభాస్కర్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ తుంపాల సతీష్, పార్టీ సీనియర్ నాయకులు కంచిపాటి వెంకటరమణ, చల్లా మహేష్, కంచిపాటి కన్నంనాయుడు, గొల్లవిల్లి శ్రీను, దారపు అప్పలనాయుడు, గంటా నర్సిబాబు, మహారాజ్ కాశి లక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ



**అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఈనెల 20న జరగబోవు శ్రీకుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం కరపత్రాన్ని మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. పట్టణంలో ప్రసిద్ధి చెందిన కుంచావారు శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని 1811వ సంవత్సరంలో స్థాపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు), ట్రెజరర్ కర్రి కృష్ణ, గౌరవ అధ్యక్షులు పాండ్రంగి సత్యరావు, కోరుకొండ సాంబశివరావు, కొమ్మోజి రామకృష్ణ, పాలూరి శ్రీనివాసరావు, కుంచా వారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ్ రిజిస్ట్రేషన్లకు స్పెషల్ డ్రైవ్



**రావికమతం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల కేంద్ర ప్రతినిధి ఎస్. త్రివేణి తెలిపారు. వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు నిర్వహిస్తున్న చిన్న తరహా పరిశ్రమల, వ్యాపారులు,కు రిజిస్ట్రేషన్ లు చేశారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వలన ఎటువంటి పూచి కత్తు లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తాయన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహాలు కూడా ఉంటాయని తెలిపారు.

## బయోగ్యాస్ తో సుస్థిర భవిష్యత్తు సాధ్యం డాక్టర్ గంగాగ్నిరావు



**పాయకరావుపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డా.గంగాగ్నిరావు బయోగ్యాస్ పై అవగాహనా సదస్సులో ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాగ్ని రావు విద్యార్థులకు బయోగ్యాస్ తయారీ విధానాలను వివరించారు.వ్యర్థాల నుండి బయోగ్యాస్ తయారు చేయటం పునరుత్పాదక శక్తి ఉత్పతి విధానాలలో ఉత్తమమైన మార్గం అని అన్నారు.తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హాని కలిగించకుండా డైరీ వ్యర్థాలు,వ్యవసాయ వ్యర్థాలు,ఫార్మా కంపెనీల వ్యర్థాలు ముడి పదార్థాలుగా ఉపయోగించి బయోగ్యాస్ తో పాటు సేంద్రియ ఎరువును,విద్యుత్తును, వాహనాలకు ఇంధనం పొందవచ్చునని,దీని ద్వారా వ్యర్థాలను సంపదగా మలచుకోవచ్చని అయన తెలిపారు.బయోగ్యాస్ యువతకు ఉపాధి కల్పించడానికి దోహద పడుతుందని, దేశ అభివృద్ధికి, సుస్థిర భవిషత్తుకు సహాయ పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, చైర్మన్ డాక్టర్ కంటిపూడి నరేంద్ర బాబు, ప్రిన్సిపల్ డా.ఎ.రామకృష్ణా రెడ్డి, శాస్త్రవేత్త, డైరక్టర్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ నగేష్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ స్వామి లక్ష ప్రదక్షణ లో పాల్గొనాలని ఎమ్మెల్యే కొణతాల ఆహ్వానం



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం, అగ్గిమర్రి చెట్టు వద్ద వేయించేసియున్న సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ 20 సంవత్సరాలకు శాఖ పూర్తయిన సందర్భంగా మొట్టమొదటిసారిగా ధనుర్మాసం సందర్భంగా నెల రోజుల పాటు అనగా తేదీ డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 16వ తేదీ వరకు జగన్నాథ స్వామి ఆలయం చుట్టూ లక్ష ప్రదక్షణకార్యక్రమం సంబంధించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి ఆహ్వాన పత్రికను జగన్నాథ్ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి మరియు గౌరీ పిఏసిఎస్ డైరెక్టర్ ఎల్లపు శ్రీనివాస, ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ అందించి ఆహ్వానించారు.

## విద్యతోనే సమాజంలో మార్పు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**అచ్యుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని కోట్ని శివ, శ్రీను అన్నారు. మంగ ళవారం కొండకర్ల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూగత ఏడాది కొండకర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురు ట్రిపుల్ ఐ.టి సీట్లు సాధించారని, వాళ్ళని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులంతా చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మారిశెట్టి వెంకట అప్పారావు, యూటీఎఫ్ ప్రతినిధి రాము ఉప్పాడ, ఇంఛార్జి హెడ్మాస్టర్ గాంధీ గారు, సీనియర్ టీచర్స్ సునీత, వేంకటేశ్వరి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

**- 36 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి 6.552 కోట్ల మంజూరు**

**- సీఎం చంద్రబాబు,ఆరోగ్య శాఖ మంత్రికి ఎమ్మెల్యే శిరీష కృతజ్ఞతలు**



**పలాస, డిసెంబర్ 16, మేజంన్యూస్:** ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస నియోజకవర్గంలో ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి 6.552 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే శిరీష కు ఓ లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడుకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ 6.552 కోట్లతో మందస మండలంలో 15, పలాస మండలంలో 7, వజ్రపుకొత్తూరు మండలంలో 14 (హెల్త్ క్లినిక్,బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ మరియు ఇతర ఆసుపత్రులకు)అభివృద్ధికి గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. దీనిని పంచాయతీరాజ్, రోడ్లు,భవనాల శాఖ, ఏపిఎంఎస్ఐడిసి శాఖలు నిర్వహణ చేయనున్నాయి.త్వరలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.పలాస నియోజకవర్గంలో వైద్య సేవలు విస్తరించే విధంగా,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య సదుపాయాలు మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో ఆర్.భీమవరం, ఆర్.శివరాంపురం, మల్లం పంచాయతీ పరిధిలో ఏడు గ్రామాలలో భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులు మరియు ప్రజలు డిమాండ్ చేశారు. 1690.11 ఎకరాల భూ సేకరణ రైతులు, స్థానిక ప్రజలు అభివృద్ధి కోసమా ? లేదా కార్పొరేటర్ సంస్థలకు, పారిశ్రామికవేత్తలకు కారుచౌకగా కట్టబెట్టడానిక ? అని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం నాయకులతో కలిసి అనకాపల్లి జిల్లా కేంద్రం నాలుగు రోడ్ల జంక్షన్లో నిరసన తెలియజేశారు. అనంతరం అనకాపల్లి లో రోటరీ క్లబ్బులో రైతు కూలీ సంఘం జిల్లా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సు లో రాష్ట్ర రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ భీమవరం సర్పంచ్ బలిన అమ్మినాయుడు, ఆర్ శివరాంపురం సర్పంచ్ నమ్మి అప్పలరాజు మరియు ఆయా గ్రామాల పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు, రైతు కూలీ సంఘాలు నాయకులు, తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.



# ఘనంగా నిర్వహించిన మోరి వరహాలమ్మ పెద్దకర్మ కార్యక్రమం



**పాడేరు, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా, పాడేరు మండలం, సుంద్రుపుట్టు గ్రామానికి చెందిన మోరి లక్ష్మయ్య (రిటైర్డ్ ఎంప్లాయ్) యొక్క తన భార్య మోరి వరహాలమ్మ అకాల మరణం చెందడంతో తన యొక్క పెద్దకర్మను తన భర్తతో పాటు తన కుమారుడు మోరి శ్రీనివాసు, కోడలు రవణమ్మ మరియు తన కుమార్తెలు సరోజిని, చైతన్య, దేవితో పాటు తన కుటుంబ సభ్యులు, బావ బామ్మర్దులు, అల్లుళ్ళు అందరూ కలిసి తన జ్ఞాపకార్ధంగా సుంద్రుపుట్టు గ్రామం స్వగృహంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు తన ఆత్మకు శాంతి చేకూరాలని తన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# గుగ్గుడు మెగా వైద్య శిబిరం విజయవంతం



**అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం,బస్కీ పంచాయితీకి చెందిన గుగ్గుడు గిరిజన గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమయ్యింది. ఆదివాసీ గిరిజన సంఘం ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో విశాఖ మహానగరం మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మారుమూల గిరిజన గ్రామం గుగ్గుడులో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లభించింది. గిరిజన ప్రాంతంలో రక్తహీనత, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, కంటి సమస్య,చర్మ వ్యాధుల వంటి రోగాలతో బాధపడుతున్న అనేకమంది గిరిజనులు ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు జరిపించుకున్నారు. ఏజెన్సీలో అదునాతనమైన వైద్యం గిరిజనులకు అందుబాటులో లేకపోవడంతో అనారోగ్యానికి గురై మంచం పట్టిన గిరిజన బాధితులను ఆదుకోవాలని అభ్యర్థించడంతో విశాఖ మహానగరం మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులు మారుమూల గిరిజన గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి. రామారావు తెలిపారు.వైద్య పరీక్షలు చేయించుకున్న గిరిజన రోగులకు ఉచితంగా మందులు అందజేసినట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రజా వైద్యశాల డాక్టర్ కామేశ్వరరావు,మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ భాగ్యరాజు, డాక్టర్ రిషి,డాక్టర్ వి.కిరణ్ కుమార్,మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ పుష్పగిరి,ఐ హాస్పిటల్ డాక్టర్ రాజు, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు బురిడి. దశరథ్ పి.భీష్మ, పి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గన్నెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్స్,అదే గ్రామానికి చెందిన గిరిజన వితంతువులకు చీరలు పంపిణీ చేశారు.హైదరాబాద్ వే మేకర్స్ ఫౌండేషన్ చైర్మన్ యేసుదాసు బృందం సహకారంతో యువ నేతలు తడబారికి. అప్పలస్వామి,శామ్యూల్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్స్,గిరిజన వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. గన్నెల ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న 119 మంది గిరిజన పిల్లలు నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్స్, గిరిజన వితంతువులు చీరలను అందుకున్నారు.ఈ నేపథ్యంలో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు వే మేకర్స్ ఫౌండేషన్ చైర్మన్ ఏసుదాసు, ఫౌండేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు,స్టేషనరీ కిట్స్ ఉచితంగా పంపిణీ చేసి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన కై వంద రోజుల ప్రచారయాత్ర



**కొత్తూరు, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** బాల్యవివాహలకు వ్యతిరేకంగా బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లో వంద రోజులు ప్రచార యాత్ర కార్యక్రమం కొత్తూరు మండలం వసప కేజీబివి లో ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ జగన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ వారి ఆధ్వర్యంలో దేశంలో బాలల హక్కుల కోసం పోరాడుతూ దేశం లో 250 సంస్థల తో భాగస్వామ్యమై ప్రస్తుతం 451 జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా లో బాలలహక్కుల బ్రెడ్స్ సంస్థ పనిచేస్తుందని, వారికీ న్యాయం జరిగేటట్లు అందుబాటులో ఉంటూ , బాల్య వివాహలు నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో కలసి పనిచేస్తు న్యాయం జరిగేటట్లు కృషి చేస్తుందని అన్నారు.వసప కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లో ఇంచార్జి ప్రత్యేక అధికారి కళావతమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం లి వివాహం చేసుకొంటే చట్టపరమైన నేరమని,18 సంవత్సరాలు వయస్సు లోపు వివాహం చేసుకొంటే ఎంటువంటి నేరం జరుగుతుందో వివరించారు. బాలికలు ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రభుత్వం ఎన్నో విద్యా వసతులు కల్పించిందని, వీటిని పొందేందుకు నైపుణ్యం పెంపొందించడానికి అనేక శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లో 50 గ్రామాలల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ మరియు ఐ సి డి యస్ కలసి పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినుల చేత ప్రతిజ్ఞ చేయించారు.కేజీబివి ప్రత్యేక అధికారిణి తో సహ టీచర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై యుద్ధ మొదలైంది

## - గాంజా నిర్మూల అవగాహన సైకిల్ ర్యాలీ




**పాడేరు, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** జిల్లాలో గాంజాయ్ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అవిశ్రాంతిగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్.తెలిపారు. మంగళవారం ఉదయం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐ.టి.డి.ఏ. జంక్షన్ వరకు జరిగిన ఈ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, డి.ఎస్.పి మహమ్మద్ షేక్ సహాభాజ్ సైకిల్ ర్యాలీలో పాల్గున్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు స్కూల్ విద్యార్థులతో నో డ్రగ్స్ నో టెన్షన్, ఇదే మీ సక్సెస్ మంత్రం, గంజాయి నుండి భవిష్యత్తును రక్షించుకొండి, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మనకొద్దు, అనే నినాదాలతో సైకిల్ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 900 ఎకరాలకు పైబడి గంజాయి సాగు చేసేవారిని గత రెండు సంవత్సరాల నుండి వాటిని ప్రజలు, రైతుల సహాయంతో పూర్తిగా. నిర్మూలించగలుగుతున్నామన్నారు . యువత గంజాయి సాగు నిర్మూలనకు మండల స్థాయి కమిటీలు ఏర్పాటుచేసి, గ్రామస్థాయి నుండి కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వాటి నుండి కలిగే కష్టాలు, నష్టాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం నుండి కాలేజ్, స్కూల్ విద్యార్థులకు, యువతి, యువకులు వాటి బారిన పడకుండా విద్య, పోలీస్,వైద్య, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు, వెల్ఫేర్, లైన్ డిపార్ట్మెంట్స్ డ్రగ్స్ బారిన పడకుండా అనునిత్యం ఎవేర్నెస్ కల్పిస్తున్నామన్నారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి. నుండి ప్రజలకు, యువతి. యువకులకు.గంజాయి వినియోగం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్ధాలు, నష్టాలు పై వివరించి వాటికీ దూరంగా ఉండాలని, అవగాహన కల్పిస్తున్నామన్నారు. మన బోర్డర్ దాటి వేరే ప్రాంతాల నుండి మన బోర్డర్ కు చేరకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ర్యాలీ అనంతరం గోడ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పోలీస్, డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ చేసిన గెడ్డవలస



**కొత్తూరు, డిశంబర్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు చేనేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బియ్యాన్ని దేశం పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకరారావు అంద జేశారు. వరదలు వచ్చే సమయంలో వరద బాదితులకు ఉచితంగా అందజేసే ఉచిత రేషన్ సరకులు పంపిణీ లో భాగంగా చేనేత పెన్షన్ పొందే వారికి ఉచిత రేషన్ సరకులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మంగళవారం మెట్టూరు రేషన్ డిపో ప్రతీ రేషన్ కార్డు గల కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో పంచదార, కిలో ఆయిల్, కిలో కందిపప్పు, అందజేసినట్లు కమలాకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గేదెల చంద్రమౌళి, డిపో డీలర్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డైరెక్టర్గా జామి వెంకటరావు ప్రమాణ స్వీకారం

**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కళింగ వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా జామి వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం విజయవాడలో బీసీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు, సవిత సమక్షంలో ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల నుండి వైశ్య సంఘ ప్రతినిధులు సుమారు 500 మంది హాజరయ్యారు. రాష్ట్ర డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన జామి వెంకట్రావును పలువురు అభినందించారు.



# ఫలించిన ప్రజా ఉద్యమం పోరాటం

## - వైసిపి నేత బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి నిన్న అనకాపల్లి కలెక్టర్ ఆఫీసులో జరిగిన డి ఆర్ సి మీటింగ్లో వైఎస్ఆర్సీపీ శాసనమండల సభ్యురాలు,రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు వరుదు కళ్యాణి,మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ప్రస్తావించారు, ఆ సమావేశంలో ఉన్నకూటమి ప్రభుత్వం ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు, కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానం చేసిన,జీవో నెంబర్ 1491 సవరణ చేసి, యధావిధిగా మునగపాక, అచ్యుతాపురం,రాంబిల్లి మండలాలను అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకుగాను వారికి సంపూర్ణ కృతజ్ఞతలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునగపాక మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు,జడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ సర్పంచ్లు సుందరపు తాతాజీ,దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు,ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి, నాయకులు మల్ల సంజీవరావు, పెతకం శెట్టి రామ జోగినాయుడు, కాండ్రేగుల జగన్, పిట్ట చిన్న మంగారెడ్డి, మల్ల కనుమ నాయుడు, కోనపల్లి రామ మోహన్ రావు, ఆడారి కాశి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలంలో మోతాదుకి మించి యూరియా వాడొద్దు

## - మండల వ్యవసాయ అధికారి ఎల్. వై కాంతమ్మ



**దేవరాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** రబీ (రెండో పంట) పంట కాలానికి సంబంధించి వ్యవసాయ పంటలు, కూరగాయలు, ఉద్యాన పంటలకు శాస్త్రవేత్తల సిఫార్సు ప్రకారం యూరియా వాడాలని మండల వ్యవసాయ అధికారిని ఎల్. వై కాంతమ్మ అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు వేయాలో అంత మోతాదు యూరియా మండలంలో అందుబాటులో ఉందని ఆమె మంగళవారం తెలిపారు. గడ్డి కి (పశువులు తినే గడ్డి) మాత్రం యూరియా వేయవద్దు అన్నారు. గడ్డికి కాంప్లెక్స్ ఎరువులు అయినా - డప్ 28-28-0, 20-20-0-13, 13-0-45, 20-20-20 వేయడం, నానో యూరియా పిచికారి చేసుకుంటే పశువులకు ఆరోగ్యానికి మంచిదన్నారు, పశువుల నుండి వచ్చే పాలు తాగే వారి ఆరోగ్యానికి మంచిదన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు 3 సంవత్సర%శీ%లు లోపు ఉన్నవి అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు.మొదటి పంట వరి వేసిన పొలాల్లో రెండో పంట వేసిన ఏ పంటకైనా ఎరువులు వేయనవసరం లేదన్నారు.మెట్టులో వేసుకునే మినుములు, పెసలు పంటకు మాత్రం ఒక ఎకరానికి 8-10 కేజీల యూరియా మాత్రమే వేయాలన్నారు.యూరియా మోతాదుకు మించి ఎక్కువ వేస్తే శాఖీయ పరమైన పెరుగుదల ఎక్కువగా ఉండీ - పూత లేటుగా వస్తుందన్నారు. మండలంలోని కలిగోట్ల పి ఏ సి ఎస్, మన గ్రోమోర్ షాప్ ను తనిఖీ చేసి,భూమి ఉండి పంట వేసిన ప్రతి రైతుకు మోతాదుకు మించి యూరియా ఇవ్వవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎస్.కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

## - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె మనోరమా



**దేవరాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన ఫిర్యాదుల విచారణలో ఎలాంటి లోపాలు లేకుండా, పూర్తి పారదర్శకత పాటించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ కె.మనోరమా అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమంగా భావించే పిజిఆర్ఎస్ లక్ష్యాలను అధికారులు చేరుకోవాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. ?మంగళవారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్ మనోరమా అక్టోబర్ నెలలో అందిన ఫిర్యాదుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. దేవరాపల్లి మండల పరిధిలో అక్టోబర్‌లో మొత్తం 32 ఫిర్యాదులు నమోదైనట్లు ఈ సందర్భంగా అధికారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ?కె.మనో రమా అక్టోబర్ నెల నుంచి కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తుల పరిష్కారంపై ఆమె ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ?సమీక్ష సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం పిజిఆర్ఎస్ ను కేవలం ఒక కార్యక్రమంగా చూడటం లేదని, ఇది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసాన్ని పెంచే వ్యవస్థ అని, అందుకే, విచారణలో ప్రతి దశలోనూ పారదర్శకత పాటించాలన్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు అధికారులు పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

# రంగానాడును జయప్రదం చేయండి వాణిశ్రీ



**అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 26 న విశాఖపట్నంలో పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా గారి ఆశయ సాధన కోసం రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ గారి ఆధ్వర్యంలో విశాఖపట్నం రామకృష్ణ బీచ్ వద్ద జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ, సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు మరియు రాధా రంగా మిత్రమండలి అనకాపల్లి జిల్లా నాయకురాలు వాణిశ్రీ పిలుపు ఇచ్చారు ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం చీమలాపల్లి గ్రామంలో రంగానాడు పోస్టర్ ను ఆవిష్కరణ చేసి రంగా గారి అభిమానులు కులమతాలకు అతీతంగా, రాజకీయాలకతీతంగా తరలిరావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు , గ్రామ పెద్దలు, యువత సియ్యాద్రి భాస్కర్, మామిడి రామకృష్ణ, మామిడి రమణ,పారి పిల్లి గణేష్,వెంకట లక్ష్మీ,తిప్పిన సాయి, జేసుదాసు , మామిడి చిలకమ్మ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు రంగానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని నినాదాలు చేశారు.

# గర్భిణులకు ప్రత్యేక వైద్యం అందించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి హైమావతి




**అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం.హైమావతి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మీటింగ్ హాలు నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులందరికీ సమీకృత అధిక ప్రమాదకర సమస్యలు గుర్తించుట, నిర్వహణ పై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి వైద్యం అందించాలని, ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణులకు వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యేకంగా వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని డీఐఓ డాక్టర్ కే.చంద్రశేఖర్ దేవ్ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సీడీ సీడీపీఓ డాక్టర్ ఎస్తేరు రాణి, చోడవరం సీఐహెచ్సీ గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, టీబీ, జ్వరం, గుండె జబ్బు, ప్రీవియస్ సీ సెక్షన్, ఫీటల్ గ్రోత్ రిస్టరక్షణ్ వంటి అంశాలపై వివరించారు. ఆర్మన్ స్వచ్చంధ సంస్థ సిబ్బంది డాక్టర్ శివ ప్రసాద్ రోగుల శిక్షణకు సంబందించిన కోర్సు మెటీరియల్ సరఫరా చేసి గ్రామస్థాయిలో వైద్యాధికారుల విధుల గురించి తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో కాత్యాయని దేవి వ్రతం



**దేవరాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని సత్యసాయి బాబా వారి ధ్యాన మందిరం నందు మంగళవారం ధనుర్మాషం ప్రారంభం సందర్భంగా కాత్యాయని దేవి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిపారు. సుమారు 50 మంది భక్తులు యువతలు, వివాహితులు పాల్గొన్నారు. ఈ వ్రతం ఆచరించడం ద్వారా వివాహ యోగం, సంతాన యోగం, ఆపమృత్యవు నివారణ, నవగ్రహ దోషం నివారణ వంటివి జరిగి సుఖశాంతులతో ఉంటారని ఇట్లా వెంకటపతి అన్నారు. ఈ వ్రతాలు సత్యసాయి భక్తులు వి. రమామణి,సుగ్గుమణి, సత్యవరపు జయంతి ఆధ్వర్యంలో జరిగాయి. ఎర్రని వస్త్రాలు, ఎర్రని పుష్పలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# మంచినీటి ట్యాంకర్ ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి





**కొత్తూరు, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన సామాజిక వేత్త, యం పీ హెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు తలపెట్టిన మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకర్ ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రజలు దాహార్తి తీర్చేందుకు ఇటువంటి సేవలు ఎంతో అవసరమని సమాజానికి తోడ్పడే సేవలు గ్రామీణ ప్రజలకు మరింత విస్తరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.స్వర్గీయ సుశీలమ్మ జ్ఞాపకార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు పేద బడుగు వర్గప్రజానీకానికి అభివృద్ధి కి ఆదర్శప్రాయం గా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంద్రుజోల గ్రామానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి



**మెలియాపుట్టి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** పంచాయితీలకు ఆదాయం చేకూర్చే ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ. వి .రమణ అన్నారు. మంగళవారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వామిత్ర సర్వే వేగవంతం చేయాలని, గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. చెత్త సంపద కేంద్రాలు పక్కాగా నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయనతో పాటు ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్, ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అక్కివరం పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పన



**ఆమదాలవలస, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తోటాడ రెవిన్యూ పరిధి అక్కివరం పంచాయతీలో అన్ని ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. అక్కివరం పంచాయతీ పరిధి కొత్త రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం ఎమ్మెల్యే, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసామని చెప్పారు. అక్కివరం పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసామని పూర్తిస్థాయి రహదారులు కాలువలు ఇతర మౌలిక సదుపాయలకు కల్పన కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని చెప్పారు. అన్ని గ్రామాల్లో సుమిత్వ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో ఈ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు రికార్డులను పరిశీలించామని అన్నారు. పంచాయతీలు ఆర్థిక పరిపుష్టత సాధించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించ వలసిందేనని ప్రజలకు గట్టిగా చెప్పారు. సర్వే నాటికి ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని చెప్పారు. కొత్త రోడ్డు ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దరమే తన ఆశయం అన్నారు. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాంతం విస్తీర్ణం తక్కువైనా జనసాంద్రత మాత్రం ఎక్కువగా ఉందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు తగ్గట్టుగా రహదారులు మురుగునీటి కాలువ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా సుందరంగా ఉండేందుకు ప్రతి ఒక్క రూ తమ వంతు సహకారం అందించాలన్నారు. సుమిత్వ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కొత్త రోడ్డు ప్రాంతంలో కాలువ గట్టు ఆక్రములపై ప్రశ్నించగా నేషనల్ గ్రీన్ ట్యూబునల్ ప్రతి మూడు నెలలకు ఒకసారి శాటిలైట్ సర్వే నిర్వహిస్తున్నందున ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. ప్రజలు కాలువ గట్లు ఆక్రమించరాదని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పంచాయతీరాజ్ స్థానిక నాయకులు తాంద్ర హరిబాబు, బుడుమూరు సీతారాం హనుమంతు బాలకృష్ణ పొన్నాడ గణపతిరావు తాంద్ర కృష్ణారావు బెండి రాము తమ్మినేని నాని గురుగుబెల్లి నీలారావు, సనపల ఋషి మెట్ట శ్యామలరావు బిజెపి నాయకులు బిర్లంగి డి. ఈ. చంద్రశేఖర్ సచివాలయ అధికారులు స్థానిక ప్రజలు ఉన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బోయిన గోవిందరాజులు

**- అట్టహాసంగా చైర్మన్ & డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం**

**- ముఖ్య అతిథులుగా మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత**



**కోటబొమ్మాళి, డిసెంబరు 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం విజయవాడలో బిసి భవన్ లో అట్టహాసంగా జరిగింది. కార్పొరేషన్ చైర్మన్ గా బోయిన గోవిందరాజులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీనవర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతేనే సాధ్యమవుతుందన్నారు. రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదల వచ్చింది తెదేపాతోనే అని అన్నారు. కులాల వారీగా వారి వృత్తుల ఆధారంగా పనిముట్లను గతంలో అందచేశామని, 2019 లో వచ్చిన ప్రభుత్వం అనగారిన వర్గాల అభివృద్ధిని పాతరేసిందన్నారు. గొప్పలు చెప్పుకోడానికి జగన్ 54 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నగదును దోచేసాడని, బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రతి కార్పొరేషన్ కి జనాభా దామాస ప్రకారం కులాల వారీగా నిధులను కేటాయించి వారి అభివృద్ధికి ఉపయోగపడేలా కృషిచేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల వారికి గత తెదేపా ప్రభుత్వంలోనే ఉద్యోగాలు, మెడికల్ సీట్స్ అధికంగా వచ్చాయన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. వైశ్యులను ఓబీసీలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ విషయమై ప్రధానితో కూడా చర్చించారని తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ గోవిందరాజులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కలింగ వైశ్యులకు బిసి సర్టిఫికెట్లు వచ్చేటట్టు చేయాలని అలాగే ఓబీసీ కూడా చేయాలని కోరారు నా జీవితాంతం తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు ముందుగా కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోయిన గోవిందరాజులుకి రాష్ట్ర వ్యవసాయ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుస్సాలువతో సన్మానించి సత్కరించారు. బీసీ మంత్రి సవితకు, మంత్రి అచ్చెన్నాయుడుకు కార్పొరేషన్ చైర్మన్ గోవిందరాజులు దుశ్శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లార్స్ అసోషాయేషన్ అధ్యక్షులు బోయిన రమేష్ , టిడిపి పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, మాజీ ఎంపీలు వెలమల కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ , వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యాక్షురాలు బాడాన రవనమ్మ, పిఏ.సీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మీ , మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉత్తరాంధ్ర జిల్లాల కళింగ కోమటి సంఘం అధ్యక్ష , కార్య వర్గ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పలాస జిల్లా కేంద్రంగా ఏర్పాటు ఉద్యమానికి వ్యాపారుల మద్దతు కోరిన దువ్వాడ శ్రీధర్



**పలాస, డిసెంబరు 16, మేజర్‌న్యూస్:** పలాస జిల్లా కేంద్రంగా ఏర్పాటు ఉద్యమానికి కాశీబుగ్గ వర్తక సంఘం ప్రముఖ పెద్దలు కేవీ గోపాల్ ను మంగళవారం జిల్లా సాధన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పలాస,ఇచ్చాపురం,టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలకు పరిపాలన వికేంద్రీకరణ పలాసను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపార,పరిశ్రమల విస్తరణలతో పాటు విద్య, వైద్య సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అలాగే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని కమిటీ సభ్యులు వివరించారు.వర్తక,రవాణా,రియల్ ఎస్టేట్,చిన్న మరియు మధ్య తరహా వ్యాపార రంగాలకు పలాస జిల్లా ఏర్పాటు వల్ల ప్రత్యక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు.అందువల్ల తమ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో వర్తక సంఘాల మద్దతు మార్గ నిర్దేశం మరియు సంఘటిత సహకారం అత్యంత కీలకమని కమిటీ అభిప్రాయపడింది.ఉత్తర శ్రీకాకుళం సమగ్ర అభివృద్ధి దిశగా పలాస జిల్లా ఒక చారిత్రాత్మక అడుగు అవుతుందని ప్రజాప్రయోజనాల కోసం అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాలని పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ బాబా తోపాటు సభ్యులు విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో దువ్వాడ జీవితేశ్వరరావు,దువ్వాడ నవీన్ చౌదరి తదితరులు ఉన్నారు.

## గ్రిగ్స్ మీట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు



**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులను ఇన్చార్జి ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం అభినందించారు. జూనియర్స్ విభాగంలో 800 మీటర్స్ పరుగు పందెంలో ప్రణతి మొదటి స్థానాన్ని, 1500 మీటర్స్ విభాగంలో వరూధిని మూడవ స్థానాన్ని సాధించారు. సీనియర్ విభాగంలో పి. ఝాన్సీ 3000, 1500,800 మీటర్ల రన్నింగ్ విభాగంలో మొదటి స్థానం, ఎం మాధురి 1500 మీటర్స్ విభాగంలో మూడువ స్థానం, జి యోగిత 800, 400 మీటర్ల విభాగంలో రెండువ స్థానం సాధించింది. ఉష్రశ్రీ 400 మీటర్ విభాగంలో మూడువ స్థానం పొందింది. 400 మీటర్స్ రిలే లో ఎం తనుశ్రీ, ఉష్రశ్రీ, యోగితా, పి.ఝాన్సీ మొదటి స్థానం సాధించారు. అండర్ 19 విభాగంలో ఫెన్సింగ్ క్రీడలో రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన ఇంటర్ విద్యార్థి కే చందు ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎం. నీలం, అధ్యాపకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

**పలాస, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ ఆధ్వర్యంలో పలాస క్రీడా మైదానంలో మంగళవారం డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో వజ్రపుకొత్తూరు,పలాస మండలాల జట్లు ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సీహెచ్. సత్యం (పలాస), బివి రమణ (వజ్రపుకొత్తూరు), చిన్నారావు (నందిగాం), ప్రధానోపాధ్యాయులు పి.రవికుమార్, కె.హరిబాబు, కళ్యాణి హాజరయ్యారు.న్యాయ నిర్ణేతలుగా పి.తవిటయ్య, తోటారావు, సిహెచ్. పద్మలోచనం, ఎస్. రామారావు, ఎస్. చంద్రశేఖర్, సీహెచ్. రాంజీ, పి. గజేంద్ర, ఆర్. శ్రీనివాసరావు, బి. తిరుమల తదితరులు వ్యవహరించారు.



# రోబో మ్యాథ్స్ భవిష్యత్తు బాటలు

**- 20న ప్రశాంతి పాలిటెక్నిక్ లో వినూత్న రోబో ప్రదర్శన**



**అచ్యుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** నేషనల్ మ్యాథమేటిక్స్ డే సందర్భంగా ఈ నెల 20న అచ్యుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఢిల్లీకి చెందిన ప్రఖ్యాత స్టెం రోబో సంస్థ ఆధ్వర్యంలో 'రోబో మ్యాథ్' ప్రదర్శన వర్క్షాప్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో ఆధునిక వైద్య, వ్యవసాయ, రక్షణ రంగాల్లో రోబోట్ల వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కోడింగ్ విధానాలు, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ ఆఫ్ రోబోట్స్, 3డీ ప్రింటింగ్ సాంకేతికతతో రోబో నిర్మాణం వంటి అంశాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించనున్నట్లు తెలిపారు. గణితం సాంకేతికత సమ్మేళనంతో విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించడమే ఈ వర్క్షాప్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'రోబో మ్యాథ్' ప్రదర్శనను అన్ని ప్రభుత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు వీక్షించవచ్చని, విజ్ఞానాన్ని అనుభవాత్మకంగా తెలుసుకునేందుకు ఇది అరుదైన అవకాశం అని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను ఈ వేదిక ద్వారా విద్యార్థులు సొంతం చేసుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ పిలుపునిచ్చారు. రోబోటిక్స్, ఏఐ వంటి రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ ప్రదర్శన దిశానిర్దేశకంగా నిలుస్తుందని తెలిపారు.

## శివాలయమునకు మైక్ సెట్ బహుకరణ



**మునగపాక, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవరపుపేట గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయానికి మంగళవారం ధనుర్మాసం సందర్భంగా దుప్పాడ మహాలక్ష్మి నాయుడు, కనక దంపతులకు కుమారుడు మైక్ సెట్ బహుకరించారు,అలాగే శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎల్లపు రమణ జ్ఞాపకార్థం మల్లయ్య అమ్మ కుమారుడు ఎల్లపు సూరప్పారావు,దేవి దంపతుల కుమారుడు నిఖిల్=60,066/ రూపాయలు విరాళంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎల్లపు సంజీవరావు,కాండ్రేగుల సంజీవ్,దుప్పాడ వాసు,తదితరులు పాల్గొన్నారు

## విశ్వశాంతి స్కూల్ లో కొత్త చట్టాలు, శక్తి అప్లికేషన్ గురించి అవగాహన కార్యక్రమం

**పోలాకి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** విశ్వ శాంతి స్కూల్ లో పది మరియు తొమ్మిది తరగతి విద్యార్థులకు కొత్త చట్టాలు, శక్తి అప్లికేషన్ వినియోగం గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోలాకి ఎస్ఐ రంజిత్ మాట్లాడుతూ, పిల్లలను ఉద్దేశించి వారికి జీవితం లో ఎలా ఎదగాలి అనేది చెప్పడం జరిగింది. విద్యార్థులుకు ప్రవర్తన ఎంత ముఖ్యమో తెలియజేయడం జరిగింది. శక్తి అప్లికేషన్ పట్ల అవగాహన చేయడం జరిగింది. ఇందులో టెక్కలి శక్తి టీం మరియు పోలాకి పోలీసులు పాల్గొన్నారు.



## అనకాపల్లి రెవెన్యూ డివిజన్ కొనసాగించాలి

**- లేకుంటే ఎలమంచిలిని రెవెన్యూ డివిజన్ చేయాలి అంటూ**

**- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మంత్రి కొల్లి రవీంద్ర కు వినతిపత్రం అందజేత**

**అచ్యుతాపురం, డీసంబర్ 16 , మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశం నందు రెవెన్యూ డివిజన విషయమై ఇప్పటివరకు ఉన్న ఎలమంచిలి సంబంధించి అనకాపల్లిలో ఉన్నందున దీనిని నక్కపల్లి రెవెన్యూ డివిజన గా మార్చడం మూలంగా అనకాపల్లి నుంచి మునగపాకకు ఉన్న దూరం ఏడు కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల దూరం పెరుగుతున్నందున, అచ్చుతాపురం ,రాంబిల్లి నిత్యం కంపెనీల యొక్క విషయాలపై ఎక్కువ రెవెన్యూ కార్యకలాపాలు ఉంటుందని వీలైతే ఏదైతే కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుందో దానిని ఎలమంచిలి కేంద్రంగా ఏర్పాటు చేయాలని లేకపోతే అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రకి వినతి పత్రం సమర్పించగ జిల్లా లోని అందరూ శాసన సభ్యులు ఏకగ్రీవం గా ముక్తా కంఠం తో అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగే లాగ తీర్మానం చేశారు.



## మునగపాక మండలం అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే

**- మంత్రి లోకేష్ హామీ**

**- మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్**

**మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే మునగపాక మండలం ఉండేలా చర్యలు తీసుకున్న ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని అధికారికంగా కలిసి రిప్రజెంటేషన్ విశాఖలో కలిసి ఇవ్వడం జరిగినది అని మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు, మునగపాక మండలన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్ కి మారిస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని, మన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ పార్టీ నాన్న హంగామా చేస్తుందని,తెలియచేయడం జరిగింది వెంటనే నారా లోకేష్ బాబు స్పందించి ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని కచ్చితంగా యధావిధిగా కొనసాగేలాగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు



## రన్నింగ్ ట్రాక్ పనులు పునః ప్రారంభం

**- వారం రోజుల్లో పూర్తి చేస్తాం : మాజీ సర్పంచ్ చిట్టిబాబు**

**నరసన్నపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. మంగళవారం ట్రాక్ పనులను పునః ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు, యువతకు అత్యంత ఉపయోగకరమైన ట్రాక్ నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని, నిధులు మంజూరు లో ఆలస్యం అయిన కారణంగా నిర్మాణ పనులు కొంతవరకు ఆలస్యం అయ్యాయని ఆయన అన్నారు. ట్రాక్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. వర్షం నీరు కళాశాలలోకి వచ్చి చేరుతుందని అందుకు డ్రైనేజ్ నిర్మాణ అవసరాన్ని ప్రిన్సిపల్ ద్వారా ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశామని, ఎమ్మెల్యే సహకారంతో డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చిట్టిబాబు అన్నారు. ప్రిన్సిపల్ పెద్దాడ లత ఉన్నారు.



## మునగపాక, రాంబల్లి, అచ్యుతాపురం, మండలాలు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే

**: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**

**మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశం నందు రెవెన్యూ డివిజన విషయమై ఇప్పటివరకు ఉన్న ఎలమంచిలి సంబంధించి అనకాపల్లిలో ఉన్నందున దీనిని నక్కపల్లి రెవెన్యూ డివిజన గా మార్చడం మూలంగా అనకాపల్లి నుంచి మునగపాకకు ఉన్న దూరం ఏడు కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల దూరం పెరుగుతున్నందున, అచ్చుతాపురం, రాంబిల్లి నిత్యం కంపెనీల యొక్క విషయాలపై ఎక్కువ రెవెన్యూ కార్యకలాపాలు ఉంటుందని వీలైతే ఏదైతే కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుందో దానిని ఎలమంచిలి కేంద్రంగా ఏర్పాటు చేయాలని లేకపోతే అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర కి వినతి పత్రం సమర్పించగ జిల్లా లోని అందరూ శాసన సభ్యులు ఏకగ్రీవం గా ముక్తా కంఠం తో అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగే లాగ తీర్మానం చేశారు. దీనిని వైసీపీ పార్టీ నానా హంగామా చేసి, కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడమే పనిలాగ పట్టుకుందని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి, డియర్ సి సమావేశంలో కూడా మన కూటమి ప్రభుత్వం నాయకులు, మునగపాక,రాంబల్లి, అచ్యుతాపురం మండలాలు అనకాపల్లి రెవెన్యూ డివిజన్ ఉండేలాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లను కలిసి జీవో నెంబర్ 14 91 సవరణ చేసి యధావిధిగా ఉండేలాగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు



## కలిగొట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**దేవరాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎల్. వై కాంతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సంబంధించిన మినుము, పెసర, అపరాల పంటలను సాగు సంబంధించి పలు సూచనలు సలహాలు పాటించాలని ఈ సందర్భంగా ఏఓ కాంతమ్మ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ అధ్యక్షుడు దొగ్గ దేవుడు నాయుడు, వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అంతర్గత ప్రతిభ బహిర్గతం...

**- హెచ్ఎం పైడి వెంకటరావు**

**నరసన్నపేట, డిసెంబర్ 16 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల స్థాయి సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల మోడల్స్, చాట్లు తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు, వారి వ్యక్తిగత నైపుణ్యాలను బహిర్గతం చేసేందుకు ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వెలమల కామేష్, ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్ శర్మ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అభ్యుదయం సైకిల్ యాత్ర



శ్రీకాకుళం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: 'అభ్యుదయం సైకిల్ యాత్ర Pedal for a Drug-Free Future పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై "అభ్యుదయం సైకిల్ యాత్ర" ద్వారా ప్రజలను, యువతను, విద్యార్ధులను మమేకం చేసుకుంటూ శ్రీకాకుళం జిల్లా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు. గంజాయి, మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా కొనసాగుతున్న "అభ్యుదయం సైకిల్ యాత్ర - పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు మాదకద్రవ్యాలు వద్దు (SAY NO TO DRUGS) - గంజాయి అక్రమ రవాణాను నిరోధిద్దాం గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన "అభ్యుదయం సైకిల్ యాత్ర" (పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు) విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి,ఐపీఎస్ గారు మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన "అభ్యుదయం సైకిల్ ర్యాలీ" విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మీదుగా విజయవంతంగా సాగి నేడు శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం పట్టణంలోకి చేరుకుంది. గంజాయి నిర్మూలన, వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, అనర్థాలు పై ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించే దిశగా సాగుతున్న అభ్యుదయం సైకిల్ యాత్ర శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశించిన రెండువ రోజు మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం రేంజ్ డీఐజి శ్రీ గోపి నాథ్ జట్టి గారు, విశిష్ట అతిథిలు జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి గారు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,ప్రత్యేక అహ్వానీతలు శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, బొగ్గు రమణమూర్తి అభ్యుదయ సైకిల్ యాత్ర బృందం సభ్యులను సాదరంగా ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, పూలమాలలు వేసి హృదయపూర్వక స్వాగతం పలికి సైకిల్ సైకిల్ యాత్ర ను లాంఛనగా ప్రారంభించారు. ఈ యాత్ర రామలక్ష్మణ జంక్షన్ వద్ద ప్రారంభమై సూర్యామహల్, జీ టి రోడ్డు,సెవెన్ రోడ్డు జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలోకి ప్రవేశించిను అనంతరం ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు బహిరంగ సభ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్ ను ముఖ్య అతిథిలు ప్రారంభించి తిలకించారు.విద్యార్థుల ఫ్లాష్‌మాబ్ , జానపద నృత్య కళా తప్పిటిగుళ్ళు, విద్యార్థులు చేసిన స్క్రిప్ట్ లు ఆకర్షణగా నిలిచాయి. స్థానిక ప్రజలు, విద్యార్థులు , ప్రవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, కార్మికులు , ప్రజా ప్రతినిధులు అడుగడుగునా ర్యాలీకి హర్షధ్వానాలు చేశారు.విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించి, "మాదకద్రవ్యాలు వద్దు %-% జీవితమే ముద్దు" అంటూ ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి గారు మాట్లాడుతూ, ౦ంచి సమాజ నిర్మాణం మంచి వ్యక్తుల వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో గత ఏడాది కాలంలో రేంజ్ పరిధిలో సంకల్పం మిషన్, కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమం లో భాగంగా ఇప్పటివరకు మొత్తం 21,206 అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము. ఈ కార్యక్రమములో 12,52,962 మంది హాజరయ్యారు,16,321 గ్రామాలు/పట్టణాలలో ఈ సంకల్పం కార్యక్రమాలు జరిగాయి . 6,459 విద్యా సంస్థలు లో సంకల్పం కార్యక్రమం జరగగా 5,26,077 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 1,59,877 కరపత్రాలు పంపిణీ చేసి, ముఖ్యమైన ప్రాంతాలు, విద్యా సంస్థలు వద్ద 388 డ్రాప్ బాక్సులు చేసి, 4,094 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది పేర్కొన్నారు.గంజాయి నిర్మూలనకు కొత్త కోణంలో చేపట్టిన "అభ్యుదయం సైకిల్ యాత్ర" ను గత నెల నవంబర్ 12వ తేదీన పాయకరావుపేటలో రాష్ట్ర హెూం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు ప్రారంభించారని, నేటికి 35 రోజులుగా విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ యాత్ర విజయవంతానికి పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల సమన్వయం కీలక పాత్ర పోషించిందన్నారు. సుమారు 1000 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ ముఖ్య పట్టణాలు, గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.దేశానికి వెన్నెముకగా నిలిచే యువత నేడు అధిక సంఖ్యలో మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి భాగస్వాములవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీ ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో తొలిసారిగా గంజాయి నిర్మూలన లక్ష్యంగా ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్రకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. మన దేశంలో డ్రగ్స్ సమస్య తీవ్రంగా ఉందని, దాని నిర్మూలనకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు జిల్లా పోలీసు శాఖతో పాటు వివిధ శాఖల సమన్వయంతో పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.1000 కిలోమీటర్లు సైకిల్ యాత్రగా సాగుతూ ప్రజల్లో చైతన్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రతి కళాశాలలో సైకాలజిస్టుల ద్వారా కౌన్సిలింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమం ఈ నెల 29వ తేదీన ఇచ్ఛాపురంలో భారీ అవగాహన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ, విశాఖపట్నం రేంజ్ పరిధిలో పాయకరావుపేటలో రాష్ట్ర హెూం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు, రేంజ్ డీఐజీ గారు ప్రారంభించిన ఈ సైకిల్ యాత్ర నెలరోజుల పాటు కొనసాగి జిల్లాకు చేరుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం గంజాయి నిర్మూలనతో పాటు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో డ్రగ్స్‌పై సరైన అవగాహన కలగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలు రహిత రాష్ట్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని 1972, 112 నంబర్లకు లేదా స్థానిక పోలీసులకు అందించాలని, ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి వంటి మత్తు పదార్థాలు నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపడుతుందని అన్నారు యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముదాలవలస ఎమ్మెల్యే శ్రీ కూన రవికుమార్ గారు మాట్లాడుతూ,డ్రగ్స్ బారిన పడిన యువతను రక్షించి, సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత సమాజం మొత్తానిదని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాలు నియంత్రణకు ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తోపాటు,ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ గోండు శంకర్ గారు "డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు" అని నినాదం ఇచ్చారు. మున్సిపల్ మైదానంలో నిర్వహించిన అభ్యుదయ సైకిల్ యాత్ర ప్రజా అవగాహన కార్యక్రమంలో, తన కుమారుడు మత్తు పదార్థాలకు బానిస కావడంతో ఎదుర్కొన్న బాధను ఓ తల్లి హృదయవిదారకంగా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పోలీసులు తమకు అందించిన సహాయం, మార్గనిర్దేశానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ శాఖల స్టాల్స్ నిర్వాహకులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, ఫ్లాష్ మాబ్ సిబ్బంది, ఎన్ సి సి సిబ్బంది, కళాకారులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అను పలువురుకి రేంజ్ డీఐజీ వారు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి హెచ్ తిరుపతి నాయుడు, అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు,డి సి ఎం చైర్మన్ అవినాష్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియ పూర్తి చెయ్యాలి

- ఓటర్ల మ్యాపింగ్ - పెండింగ్ లేకుండా చూడాలి
- నాలా కలెక్షన్లు పూర్తి చేయాలి - వచ్చే రెవెన్యూ సదస్సు లోగా సర్వే లు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి -
ప్రగతిలో పురోగతి లేని అధికారులపై చర్యలు
: ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజా



పాడేరు, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: జిల్లాలో రెవిన్యూ రీ సర్వే, మ్యూటేషన్, ప్రక్రియలో అలసత్వం చేయకుండా చూడాలని, మరల గ్రామ సభలు నిర్వహించే నాటికి రీ సర్వే పూర్తి చేయాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి సబ్ కలెక్టర్స్, ఆర్డీవోస్, అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో రెవెన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా. ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ భూములు, పట్టా ల్యాండ్స్ పూర్తిగా పరిశీలించి వెబ్ ల్యాండ్ సబ్ డివిజన్ చేయాలని, ఎవరి భూమైతే వారి పేరును మాత్రమే సర్వే చేసి నమోదు చేయాలని భూమి ఉన్నవారికి లేనట్టుగా లేని వరకు ఉన్నట్టుగా నమోదు చేయరాదని వాటిపై తిరిగి కంప్లైంట్ రాకుండా చూడాలని, పట్టా చేసేటప్పుడు 1,2 సార్లు పరిశీలించి తర్వాత మాత్రమే పట్టాలు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికార్డులకు సంబంధించిన ప్రతి రికార్డ్ వెబ్ లాండ్ చెయ్యాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలద్వారా లబ్ధి పొందడానికి సంబంధిత పత్రాలు లబ్దిదారులకు అందజేయడంలో ఆలస్యం కాకూడదని, బి అండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులు ప్రోపర్ అండర్స్టాండ్మెంట్ చేయకుండా, అప్లికేషన్లు త్రిప్పి పంపారాధని, వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి నా వెనువంటనే పరిష్కరించాలని దీనిపై తాసిల్దార్ శ్రద్ధ చూపాలని, ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా చూడాలని, పదేపదే అప్లికేషన్ రిపీట్ రాకుండా చూడాలని పేర్కొన్నారు. పిటిషన్ దారితో మాట్లాడి పదే పదే పిటిషన్ రిపీట్ కాకుండా చూడాలని సమస్యను పరిష్కరించే దిశ గా చూడాలన్నారు. రీ సర్వే ప్రక్రియలో గ్రామం యొక్క సరిహద్దుల లో ఉన్న సమస్య లను బట్టి భూ హక్కుదారు, యజమన్యులకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలలో సమస్యలు సంబంధిత ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్య విఆర్ఓ గాని, తాసిల్దార్ స్థాయిలో ఫిజికల్ వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో టెక్నికల్ సమస్యలు ఉంటే కలెక్టరేట్ ఈడీఎం కు ఫిర్యాదు చెయ్యాలని తెలిపారు. భూ సర్వేలు నిర్వహించినప్పుడు భూమికి సంబందించిన యజమాని, లబ్ధిదారుల నుండి ఎటువంటి లంచం, అక్రమ వసూళ్లు చేయకుండా అధికారులు చూడాలని అలాంటి వారిపై కంప్లైంట్లు వచ్చినట్లయితే ఎంక్వయిరీ అనంతరం చర్యలు తప్పదని అన్నారు.

## తట్టబంద పంచాయతీ విభజనపై ఉద్రిక్తత



రావికమతం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మండలంలో తట్టబంద పంచాయితీ విభజన గ్రామసభ లో ఉత్రికత నెలకొంది. పంచాయతీలో ఎల్ ఎన్ పురం, పొర్లుపాలెం, బూరుగుపాలెం, కసిరెడ్డి పాలెం గ్రామాలను కలుపుతూ ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఒక వర్గం ప్రతిపాదించింది దీనిపై మంగళవారం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి విజయ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. దీనిలో పంచాయతీ విభజను మరొక వర్గం వ్యతిరేకించింది. గ్రామస్థాయిలో ప్రజల నుంచి ఎటువంటి ప్రతిపదన రాకుండా విభజనకు గ్రామసభ నిర్వహించడంపై సింబోతు నాయుడు తదితరులు వ్యతిరేకించారు దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ఒక దశలో వేదికలో వేసిన కుర్చీలు పైకి లెగిసెయి ఒక వర్గంపై మరొక వర్గం దాడికి దిగుతున్న నేపథ్యంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదర గొట్టారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విజయను వివరణ కోరగా విభజన ప్రతిపాదనపై ఏకభిప్రాయం కుదరలేదన్నారు.

# మహిళ టి 20 పై ఏసీఏ సమీక్ష..

- **ఈనెల 21,23 న మహిళ టి 20 కి ఏర్పాట్లు**
- **పలు సూచనలు చేసిన సీపీ శంఖబత్రబాగ్చి**

**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

విశాఖ వేదికగా జరగనున్న ఈనెల 21,23 భారత్-శ్రీలంక మహిళల టి-20 మ్యాచ్ తో అన్ని ఏర్పాట్ల పరిశీలించేందుకు సమీక్షి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా యంత్రాంగ అధికారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి,డీసీపీ-1 మణికంఠ,డిసిపి-2 మేరీ ప్రశాంతి,డీసీపీ అయ్యప్ప నాయుడు,జోనల్ కమిషనర్,జీవీఎంసీ,గిరిష్ డాంగ్రే,సీఓఓ,ఏసీఏ తో మ్యాచ్ నిర్వహణ పై చర్చించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. డిజిటల్ ఎం-టికెట్లు, ఈ-టికెట్లు, ఫిజికల్ టికెట్లు సహా బహుళ టికెటింగ్ మోడ్‌లు.టికెట్ కౌంటర్ల వద్ద బలోపేతమైన భద్రత.పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థలు.ప్రజలతో సమర్థవంతమైన సంభాషణ కోసం మెరుగైన కేంద్రీకృత పబ్లిక్ అడ్రెస్ (పీఏ) వ్యవస్థ. స్టేడియంలోకి నీటి బాటిల్స్ అనుమతించరు.సందర్శించే జట్ల భద్రత కోసం మహిళా పోలీసులను కూడా బందోబస్తు ఇస్తామని సీపీ తెలిపారు.ఏసీఏ సీఓఓ గిరిష్ డాంగ్రే మాట్లాడుతూ..రెండు జట్లు ఈనెల 17 తేదీన విశాఖ కు రావడం జరుగుతుందని చెప్పారు..ఇరు జట్లు భారత్ జట్టు నోవోటెల్‌లో,శ్రీలంక జట్టు ఫోర్ పాయింట్స్ హోటల్‌లో ఉంటాయన్నారు.21, 23 డిసెంబర్‌లో జరిగే భారత్-శ్రీలంక మ్యాచ్‌కు బీసీసీఐ అధికారులు కూడా సమావేశంలో పాల్గుటారని తెలిపారు.మ్యాచ్ కు వచ్చే సందర్శకులకు వేదికపై ఉచిత తాగునీరు సౌకర్యం.బి గ్రౌండ్ వద్ద కేటాయించిన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.మ్యాచ్ టికెట్లు కోసం జోమాటో యాప్‌లో టికెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలియజేసారు.వీటి ధరలు 200,300,350,400..రేట్ల తో ఉంటాయని తెలిపారు. ఏసీఏ జిల్లా యంత్రాంగం, దర్యాప్తు సంస్థలతో కలిసి భద్రతా చర్యలు నిర్వహిస్తునట్లు చెప్పారు.



# సింబయాసిస్ నరేష్ కుమార్‌కు ఏయూ డాక్టరేట్




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధక విద్యార్థి, సింబయాసిస్ టెక్నాలజీస్ సిఈఓ ఓరుగంటి నరేష్ కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహ రావు పర్యవేక్షణలో వర్క్‌ప్లేస్ డైనమిక్స్ అండ్ చాలెంజెస్ ఇన్ ద ఐ.టి సెక్టార్ పోస్ట్ పేండమిక్-ఏ కేస్ స్టడీ ఆన్ వర్క్ ఫ్రం-హెూం ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులను నరేష్ కుమార్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విభాగ ఆచార్యులు, పరిశోధకులు, శ్రేయోభిలాషులు నరేష్ కుమార్‌ను అభినందించారు. అనంతరం నరేష్ కుమార్ ను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు తన కార్యాలయంలో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.పనిచేసే కార్యాలయ గతిశీలత మరియు కోవిడ్ మహమ్మారి అనంతర ఐటీ రంగంలో సవాళ్లు: ఆంధ్రప్రదేశ్‌లో వర్క్-ఫ్రమ్-హోమ్ పై ఒక అధ్యయనం అనే అంశంపై నరేష్ కుమార్ తన పరిశోధన జరిపారు. కోవిడ్ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటి రంగంలో ఎదురైన సవాళ్లను తన పరిశోధనలో అధ్యయనం చేశారు. సుదీర్ఘ కాలంగా సాఫ్ట్‌వేర్ సంస్థను నిర్వహిస్తూ, ఐటి వ్యవస్థను, అభివృద్ధిని, సవాళ్లను సునిశితంగా పరిశీలిస్తున్న నరేష్ కుమార్ ఆ రంగానికి ఎదురైన సవాళ్లను పరిశోధన అంశంగా తీసుకుని తన పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని ఏయూకు సమర్పించి, డాక్టరేట్ పొందారు.ఋషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ , వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఉపాధ్యక్షునిగా నరేష్ కుమార్ సేవలు అందిస్తున్నారు. నరేష్ కుమార్ గతంలో బిఈ, ఎంబీఏ, ఎంఫిల్ డిగ్రీలను పూర్తి చేసి నేడు ఏయూ నుంచి పీ.హెచ్.డి అందుకున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా జనసేన



**పద్మనాభం, డిసెంబర్ 16,మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం అయినాడ పంచాయతీలో కొన్ని రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మూడు పూరిల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానిక నాయకులు భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు మూడు రోజుల క్రితం కొంత నగదును అందించడంతోపాటు ఇన్చార్జికి విషయాన్ని తెలియపరిచారు. ఈ విషయంపై జనసేన నాయకులు రాష్ట్ర పిసిపి డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల మంగళవారం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన స్థలాన్ని పరిశీలించారు, బాధితులతో మాట్లాడారు. బాధితులకు అండగా ఉంటామని జనసేన పార్టీ సొంత నిధులతో వారికి కావలసిన నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, తార్పానులు పంపిణీ చేశారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారి తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన ఇల్లు వారికి రావలసిన ప్రభుత్వ సహాయ సహకారాలు వెంటనే అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, శాఖరీ. శ్రీనుబాబు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ రామలక్ష్మి, వి బి నాయుడు ప్రోగ్రాం కమిటి మెంబర్,పిఏసిఎస్ డైరెక్టర్ పద్మనాభం కిలారి రమణ, డైరెక్టర్ రెడ్డి శీను, రమేష్, సురేష్,, పుప్పాల అప్పలరాజు, మనీ, గుర్నాథ్ మండల నాయకులు జిల్లా నాయకులు ముఖ్య నాయకులు అయినాడ లో పాల్గొనడం జరిగింది.

# గీతం ఆసుపత్రికి రెండు పార్థివదేహాలు అప్పగింత




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు మానవ శరీరాన్ని అద్యయనం చేసి వృత్తి ధర్మాన్ని సమర్ధంగా పాటించడానికి వీలుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన డాక్టర్ రామన్న ఛారిటాబుల్ ట్రస్ట్ రెండు పార్థివ దేహాలను మంగళవారం అప్పగించింది. కర్ణాటక కు చెందిన నిర్మల పుండరిక రాయిబాగి (69 సంవత్సరాలు), కలపు యల్లప్ప ఇంగడల్లి (83 సంవత్సరాలు) ల పార్థివ దేహాలను గీతం ఆసుపత్రిలోని శరీర నిర్మాణ శాస్త్ర విభాగానికి అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రామన్న ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ మహంతేష్ రామన్నవార్ మాట్లాడుతూ శరీరదానంపై అవగాహనకు తన తండ్రి పార్థివ దేహాన్ని 2010 స్వయంగా తానే విచ్ఛేదనం చేశానని తెలిపారు. వైద్య విద్యార్థులకు మొదటి గురువుగా పార్థివ దేహాలను పేర్కొంటారని, శరీర దాత నిస్వార్థ ప్రవర్తనను అభినందించడానికి పార్థివ దేహానికి గౌరవ సూచనగా ప్రమాణం చేస్తారని వివరించారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న గీతం వైద్య కళాశాలల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, శరీర నిర్మాణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ పద్మని, వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్) డాక్టర్ రమణరావు శరీర దానానికి ముందుకు వచ్చిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైల్వే జోన్ గెజిట్ విడుదలకాక రాష్ట్రం నష్టపోతోం...భీశెట్టి

- కేంద్రరైల్వే మంత్రికి లేఖరాసిన లోక్ సత్తా!!



**విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడ్డ దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్)రైల్వే జోన్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసి 11 నెలలు పూర్తి కావచ్చినా నేటికీ కేంద్ర రైల్వే శాఖ గెజిట్ విడుదల చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కి రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి లో కేంద్ర ప్రభుత్వం దక్షిణ కోస్తా(సౌత్ కోస్ట్)రైల్వే జోన్ ఏర్పాటు చేసిందని 2020 లో 170 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చేసారని 2025 జనవరి లో డిపిఆర్ ఆమోదిస్తూ జనవరి 8 న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం జోన్ కార్యాలయంకి శంకుస్థాపన కూడా చేసారని 2025 జూన్ 5 న జోన్ జిఎం గా సందీప్ మాథుర్ ని నియమించారని,విఎంఆర్డీఏ నిర్మించిన డెక్ బిల్డింగ్ లో 6,7, అంతస్థుల భవనాలు తీసుకొని సిద్ధంచేసారని,ఇన్ని చేసి కూడా నేటికీ రైల్వే జోన్ గెజిట్ విడుదల చెయ్యలేదని గెజిట్ విడుదల చెయ్యకపోతే ఉద్యోగుల సర్దుబాటు, జోన్ హద్దులు, పరిపాలనా వ్యవహారాలు ఎలా సాగుతాయని భీశెట్టి ప్రశ్నించారు విశాఖపట్నం, విజయవాడ,గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు ఇప్పటికే వెనకపడ్డాయని కేంద్ర మంత్రులు, మన రాష్ట్ర ఎంపిలు,గెజిట్ విడుదలకు కృషి చెయ్యాలని, విశాఖపట్నం రైల్వే జోన్ రాజు లేని రాజ్యంల ఉందని,రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 8 లో జోన్ అంశం స్పష్టంగా ఉండికూడా 12 సంవత్సరాల్లో పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తంచేశారు, ఈ సమావేశంలో సామాజిక ఉద్యమకారుడు అనుమోలు గాంధీ,లోక్ సత్తా ప్రతినిధులు ఉప్పులూరి రవితేజ,సతీష్,అరెస్పీ రాష్ట్ర అధ్యక్షుడు జానకిరామ్, ప్రసాద్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాచరణ గా సీపీ సెవెన్ డ్రీమ్స్..

➪ సెక్యూరిటీ కౌన్సిల్ (విసిఎస్సి) సమావేశంలో సీపీ ➪ ప్రజలకు తోడుగా నిలుస్తూ ➪ సిబ్బంది సంక్షేమం కోసం అహర్నిశలు ➪ హోంగార్డు ల భవిష్యత్ పై మొదటి సారిగా సీపీ సరికొత్త ఆలోచన ➪ విశాఖ పోలీసు అంటే దేశవ్యాప్తంగా చూడాలి అనేదే నా ఆంక్ష

విశాఖ క్రైం : డిసెంబర్ 16 మేజర్ న్యూస్: విశాఖ పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమల సంస్థల ప్రతినిధులతో విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (విసిఎస్సి) సమావేశం ను పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించారు.ఈ సమావేశం లో విశాఖ నగరంలో భద్రత, సంక్షేమం మరియు అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పోలీస్ కమిషనర్ "సెవెన్ డ్రీమ్స్ " అనే దూరదృష్టి గల ప్రణాళికను వెల్లడించారు. విశాఖ నగరం దేశంలోనే ఉత్తమ పోలీసింగ్ గల నగరంగా, ఆ తర్వాత ప్రపంచంలోనే ఆదర్శ పోలీసింగ్ నగరంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఇది కేవలం పోలీస్ శాఖ కల మాత్రమే కాకుండా, నగర ప్రజలందరి కలగా మారాలని ఆయన ఆకాంక్షించారు.ఈ లక్ష్య సాధనలో విశాఖపట్నం భద్రతా మండలి వైజాగ్ సెక్యూరిటీ కౌన్సిల్ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.ట్రాఫిక్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, ప్రణాళిక ప్రకారం 2026 ఏప్రిల్ 1 నుండి ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను నగరంలో ప్రవేశపెట్టనున్నామని, ఈ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ సిగ్నల్స్ సమకాలీకరణ జరిగి,వాహనాల సగటు వేగం పెరిగి ప్రజలు తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారని తెలిపారు. ఆటోమేటిక్ నంబర్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ఉల్లంఘనదారులకు ఇంటికి చేరకముందే చలాన జారీ అయ్యే విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ జరుగుతుందని చెప్పారు. ఈ విధానంతో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాధ్యత పూర్తిగా ఆధునిక సాంకేతికత తీసుకుంటుందని, ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్ నియంత్రణపై మాత్రమే దృష్టి సారిస్తారని తెలిపారు. ట్రాఫిక్ వాలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేయడంలో, అలాగే ట్రాఫిక్ సమస్యలపై స్వతంత్రంగా అంచనా వేయడంలో భద్రతా మండలి సహకారం అవసరమని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా భర్తలు లేదా కుటుంబ సభ్యులచే హింసకు గురైన మహిళలు, అలాగే పిల్లలతో విడిచిపెట్టబడిన




మహిళలకు సమాజం అండగా నిలవాలని, భద్రతా మండలిలోని దాతలు మరియు దయాగుణం కలిగిన వ్యక్తుల సహకారంతో బాధిత మహిళలకు పునరావాసం కల్పించి, వారి పిల్లలకు విద్య అందించేలా నిధులు సమకూర్చాలన్నదే తమ ఆశయమని సీపీ వెల్లడించారు. సమాజంలోని బలహీన వర్గాలకు జీవనోపాధి మరియు పునరావాసం కల్పించాలని, ఆశ్రయం లేని వారు, ట్రాన్స్‌జెండర్లు, జైలు నుంచి విడుదలైన మాజీ ఖైదీలు, డ్రగ్ మరియు మద్యం వ్యసనాల నుంచి కోలుకున్నవారు, నిరుద్యోగులైన పోలీస్ సిబ్బంది పిల్లలు మరియు రిటైర్డ్ హోమ్ గార్డులకు తగిన ఉపాధి కల్పిస్తే వారు తప్పుదారుల్లోకి వెళ్లే అవకాశాలు ఉండవని తెలిపారు. సమాజం అంగీకారం మరియు సహకారం లభిస్తే విశాఖపట్నం మరింత సురక్షితమైన నగరంగా మారుతుందని సీపీ తెలిపారు..హోమ్ గార్డుల సంక్షేమంపై కమిషనర్ ఆవేదన వ్యక్తం చేస్తూ, హోమ్ గార్డులు 60 ఏళ్ల తర్వాత ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా పదవీ విరమణ చేయాల్సి వస్తోందని, ఉద్యోగ భద్రత లేకుండా, అనారోగ్యంతో ఉన్నప్పుడు వేతనం కూడా కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని, అందుకే హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేయాలనీ తెలిపారు. నగర భద్రతను మరింత పటిష్టం చేసే మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, ప్రతీ ప్రాంతంలో నైట్ విజన్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫుటేజ్‌ను క్లౌడ్‌లో భద్రపరచాలని, బిజీ కూడళ్లలో ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా జాతీయ లేదా రాష్ట్ర క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటాబేస్‌లలో ఉన్న నేరస్తులను గుర్తించి వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసే విధానం అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డ్రోన్‌లతో పాటు, నిఘా, నేర నిరోధం, సైరన్ మరియు పబ్లిక్ అడ్రస్ వ్యవస్థలతో కూడిన ఆధునిక డ్రోన్‌లు, అలాగే విపత్తుల సమయంలో ఆహారం మరియు మందులు సరఫరా చేసే డ్రోన్‌లు మరింత అవసరమని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండాలన్నదే లక్ష్యమని వెల్లడించారు. ఆర్కే బీచ్ భద్రత మరియు ట్రాఫిక్ ఉపకరణాలపై దృష్టి సారించాలని, మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు, లైట్లు, లైఫ్ గార్డులు ఏర్పాటు చేయాలని, మునిగిపోతున్న వారిని రక్షించేందుకు రిమోట్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ బోట్లు మరియు లైఫ్ జాకెట్లు అవసరమని, అలాగే మద్యం సేవించి వాహనం నడిపే వారిని గుర్తించేందుకు మరిన్ని బ్రీత్ ఎనలైజర్లు, అతివేగాన్ని గుర్తించేందుకు స్పీడ్ లేజర్ గన్‌లు అవసరమని పేర్కొన్నారు.ఏడవది ప్రజల్లో అవగాహన మరియు



ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీపీ, ప్రతి రకమైన సైబర్ నేరంపై తెలుగులో అవగాహన చిత్రాలను రూపొందించి, వాటిని వీధుల్లో మొబైల్ వాహనాల ద్వారా ప్రదర్శించాలని, వ్యసన విముక్తి కేంద్రాలు సరిపోవడం లేదని, ప్రతి డ్రగ్‌కు అనుగుణంగా ఉత్తమ చికిత్స అందించే కేంద్రం ఏర్పాటు చేయడానికి భద్రతా మండలి సహకారం అవసరమని తెలిపారు. ఆసుపత్రులకు దూరంగా ఉన్న ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు హెచ్.పి.ఓ టీకాలు అందించి ప్రతి బాలికకు టీకా అందిన దేశంలో తొలి నగరంగా విశాఖపట్నాన్ని నిలపాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. అలాగే టైఫాయిడ్, న్యుమోనియా, ఇన్‌ఫ్లుయెంజా వంటి ముఖ్యమైన టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళలపై ఆన్‌లైన్ నేరాలు, ఆస్తి నేరాలు, డ్రగ్స్, మానవ అక్రమ రవాణా మరియు ఆర్థిక నేరాలపై క్రమం తప్పకుండా ప్రజలకు చేరువయ్యే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలు, పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ద్వారా అద్భుతాలు సాధించవచ్చని కమిషనర్ గారు పేర్కొన్నారు.చాలా కాలం నుండి భద్రతా మండలి నిద్రావస్థలో ఉందని, ఇకపై చురుకుగా పనిచేసే, తనను కూడా నిద్రపోనివ్వని సభ్యులు కావాలని,, పోలీస్ శాఖ తరపున గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్‌లను సమన్వయాధికారులుగా నియమించినట్లు తెలిపారు. అనంతరం విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నుండి పలువురు ప్రతినిధులు విశాఖ నగర అభివృద్ధికి మరియు పలు సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడానికి తమ కార్యా చరణ తెలియజేయడం జరుగుతుంది,తిరిగి 2026 జనవరి 07 వ తేదీన రెండవ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తీర్మానించారు. ఈ కార్యక్రమం నందు డిసిపి-1, డి.సి.పి-2 పాటుగా ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, నగర విసిఎస్సి నాయకత్వ బృందం ,వీసి ఎస్సీ సభ్యులు, పలు పరిశ్రమల ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాడేరు ఐటిడిఏ కాఫీ బోర్డు అధికారుల తీరుపై ఆగ్రహం

**అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్:** కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతుల సంక్షేమంపై పాటుపడని పాడేరు ఐటిడిఏ కాఫీ బోర్డు అధికారుల తీరుపై జాతీయ,జిల్లా కాఫీ రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ కాఫీ రైతు సంఘం నాయకుడు గెమ్మెలి.చిన్నబాబు,అల్లూరి సీతారామరాజు జిల్లా కాఫీ రైతు సంఘం నాయకుడు కె. లక్కు మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ కాఫీ బోర్డు అధికారుల వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు పండిస్తున్న అరకు ఆర్గానిక్ కాఫీ కు అంతర్జాతీయ మార్కెట్ లో మంచి గుర్తింపు ఉన్నప్పటికీ,కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు మాత్రం ప్రభుత్వం కాఫీ బోర్డు ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలు అందటం లేదని వారు వాపోయారు.2023వ సంవత్సరం నుంచి కొత్తగా పదివేల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న పదివేల మంది రైతులు,2024వ సంవత్సరంలో కన్సలిడేషన్ కింద 12,000 ఎకరాల్లో సాగు చేస్తున్న 12,000 మంది రైతులు,2025వ సంవత్సరంలో 8,000 ఎకరాల్లో కన్సలిడేషన్ పనులు చేశారని,వీటికి సంబంధించిన డబ్బులు నేటికీ జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క కాఫీ రైతుకు ఎకరాకు కన్సలిడేషన్ పనులు చేసినందుకు గాను ఎకరాకు 9,000రూపాయలు చొప్పున మూడు సంవత్సరాల ప్రోత్సహక నిధులు సుమారు 2000 కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని వారు వివరించారు. గతంలో 67 కోట్ల రూపాయల బకాయి నిధుల కోసం కాఫీ గిరిజన రైతులు పాడేరు ఐటీడీఏ ఎదుట ఆందోళన చేస్తే రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇంతవరకు జమ చేయలేదని వారు విమర్శించారు.ప్రతిసారి ప్రతి సంవత్సరం నిధులు విడుదల అవుతున్నప్పటికీ రైతుల ఖాతాలో మాత్రం జమ కాకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు చెప్పారు.కాఫీ గిరిజన రైతుల కు సంబంధించిన నిధులు ఏమవుతున్నాయో అధికారులు చెప్పాలని వారు ప్రశ్నించారు. వారం రోజుల క్రితం వివిధ దిన పత్రికల్లో గిరిజన ప్రాంతంలో లక్ష ఎకరాలు కాఫీ తోటల విస్తరణ కు సుమారు 2000 కోట్ల రూపాయలు విడుదలైనట్లు కథనాలు వెలువడ్డాయని, అయితే నేటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదన్నారు.ఒక వైపు గత 20 సంవత్సరాల నుండి కాఫీ బోర్డులో పని చేస్తున్న ఉన్నత స్థాయి ఉద్యోగులు ఏడి,జెవిఎల్ లకు బదిలీలు ఎందుకు కావడం లేదో అర్థం కావడం లేదన్నారు.సుదీర్ఘ కాలం పాటు ఇక్కడే తిష్ట వేసి ఉన్న ఈ అధికారుల వల్ల కాఫీ రైతులకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని వారు పేర్కొన్నారు.గిరిజన ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బందికి లలో బదిలీలు జరుగుతుంటే పాడేరు ఐటీ డి ఏ కాఫీ బోర్డు అధికారులు,సిబ్బందికి ప్రభుత్వం నిబంధనలు వర్తించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.కాఫీ రైతులకు ప్రోత్సాహకాలు అందించడంలో అశ్రద్ధ కనబరిచిన,కాఫీ రైతులకు ప్రోత్సహించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబించిన, బకాయి నిధులు జమ చేయడంలో జాప్యం చేసిన, సంవత్సరాల తరబడి కాఫీ బోర్డులో పాతుకుపోయిన అధికారులను వెంటనే బదిలీలు చేయకపోయిన సహించేది లేదని వారు హెచ్చరించారు. కాఫీ రైతుల సమస్యలు పరిష్కరించని పక్షంలో కాఫీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జాతీయ, జిల్లా కాఫీ రైతు సంఘం నాయకులు గెమ్మెలి.చిన్నబాబు,కె.లక్కు హెచ్చరించారు.

